ప్రిసిడెంట్ &
పగోడా తయారీకలు
నెక్లెలెస్ హేరాయిల్, పౌడ్, టాల్కమ్ పౌడర్, హాట్ వాటర్ బ్యాట్లర్ & మరియు ద్రవ్యములు.
బహుమానము

ఉచితము

మీరు కొనే ఒక్కొక్క ప్రిసిడెంట్ & పగోడా తయారీకలతో ఒక్కొక్క అందమైన 1963 అనోపెల్ కంకర్షణలో మీకు కాలెండర్ బహుమానముగా ఇవ్వబడును. 10 రకములైన సుందరమైన కాలెండర్లు కలవు. వారిలో మీకు ఇష్టమైన ఏ కాలెండర్‌నైనను ఎన్నుకోవచ్చును.

శ్రీ రథోడ్ ట్రేడింగ్ కంపెని మద్రాసు-1.

క్షయ వ్యాధికి గృహమునందే చికిత్స

క్షయ రోగులను యిప్పుడు విధిగా ఆసుపత్రులందు చికిత్సకై వుంచ నక్కరలేదు.

వారి యిండ్లయందే వారికి చికిత్స చేయవచ్చును.

వైద్యులు యిండ్లకు వచ్చుట, రోగ వ్యాప్తి నివారణ విధానములు, యివి అభివృద్ధిఅగుటచేత హాస్పిటల్సు మరియు ఆరోగ్య కేంద్రాలకంటే సలహా వైద్యశాలలే యిప్పుడు ప్రాధాన్యత పొందుచున్నవి.

ఈ సేవల నిండు వుపయోగములు మన ప్రజలకు అత్యంత సహాయకరముగా నన్ని హిత పర్చవలెను. టిబి సీలు అమ్మక ప్రచారము యిందుకు సహాయపడగలదు.

టిబి సీళ్లు అధికంగా కొనండి

ఒక టిబి సీలు వెల పది నయాపైసలే!

సీళ్లు లభించు చోట్లు: ది ట్యూబర్‌కులోసిస్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్, బర్కత్‌పుర, హైదరాబాద్ మరియు దాని వివిధ ఏజెన్సీలు.

ఇండియాలో పదమూడవ టిబి సీళ్ల అమ్మక పచారము

(ట్యూబర్‌కులోసిస్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా, న్యూఢిల్లీవారిచే ప్రారంభింపబడినది)

స్థందాతలు: డైరెక్టర్ ఆఫ్ ఇన్‌ఫర్మేషన్ అండ్ పబ్లిక్ రిలేషన్స్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, హైదరాబాద్.

వేరుబాటు ప్రచారం రాజ్యాంగ విరుద్ధం

చట్టం అమలుకు నిర్ణయం: దక్షిణ మండలానికి ప్రత్యేక పోలీస్‌దళం

కన్యాకుమారి సమావేశంలో మరికొన్ని ముఖ్యసమస్యలపై నిర్ణయాలు

కన్యాకుమారి, డిసెంబర్ 30:

భారత యూనియన్ నుంచి విడిపోవాలనే వాంఛితాన్ని రాజ్యాంగ విరుద్ధమైనదిగా పరిగణించేందుకు శాసనం చెయ్యాలనే ప్రతిపాదనను నేడిక్కడ దక్షిణ ప్రాంతీయ మండలి సమావేశంలో ఏకగ్రీవంగా బలపరిచారు.

ఇందుకు సంబంధించిన బిల్లును, వీలయితే వచ్చేపార్లమెంటు సమావేశంలో ప్రతిపాదించగలమని దేశీయాంగశాఖామంత్రి శ్రీలాల్ బహదూర్ శాస్త్రి సూచించారు.

ఒక్కరోజు జరిగిన ప్రాంతీయ మండలి సమావేశాలు, తీర్మానాలు నేటి సాయంకాలం పత్రికలకు అధికారరీత్యా అందజేశారు.

ఆంధ్ర ముఖ్యమంత్రి వివరణ

భారత్‌నుంచి వేరుబాటు ఉద్యమ నిర్మూలనకై జాతీయ సమైక్యత, ప్రాంతీయతమితి చేసిన సిఫారసులను తాము ఆమోదించినట్లు దేశీయాంగ మంత్రికి తుదకే వెల్లడిచేశామని ఆంధ్రప్రదేశ్, మద్రాసు, మైసూర్, కేరళ ముఖ్యమంత్రులు ప్రాంతీయ సమితికి తెలియజేశారు.

జాతీయ సమైక్యత, ప్రాంతీయ సమితి చేసిన సిఫారసు లివి:

(1) భారత యూనియన్ నుంచి విడిపోవాలనే ప్రచారం రాజ్యాంగ విరుద్ధమని స్పష్టంగా ప్రకటించేందుకు వీలుగా రాజ్యాంగాన్ని సవరించాలి.

(2) కౌన్సిళ్ళ, పార్లమెంటు ఎన్నికలకు నిలచే అభ్యర్థులు దేశ సమైక్యతను, అఖండత్వాన్ని కాపాడగలమని ప్రమాణం చెయ్యాలి.

భాషరీత్యా అల్పసంఖ్యాక తర్గంవారైన వారికి రక్షణల అమలు విషయమై జాతీయ సమైక్యత ప్రాంతీయ మండలి ఉపసంఘం సిఫారసులను ప్రాంతీయ మండలి సభ్యులు ఆమోదించారు.

వివిధ ముఖ్యమంత్రులు ఆమోదించిన త్రిభాషావిధానం అమలుకు సభ్యులు ఆమోదించారు.

మద్రాసులో రక్షణలు

అల్పసంఖ్యాకవర్గాలు మాతృభాషకు 15 శాతంకంటె ఎక్కువమంది వుండే ప్రాంతాలలో ఆయాభాషలలో ప్రభుత్వ కార్యకలాపాలు నిర్వహణకు ఉత్తరువులు జారీచేసేందుకు మద్రాసు, కేరళ సమ్మతించినవి.

వెనుకబడ్డ రాష్ట్రంలో ఉద్యోగాలకు దరఖాస్తులు పెట్టుకునేవారికి తమిళంలో మంచి పరిజ్ఞానం వుండాలనే షరతును మద్రాసు ప్రభుత్వం తొలగించరదలచింది. ఉద్యోగానికి దిగుకోవేముందుతమిళంలో మంచిప్రవేశం అవసరంలేదు. అయితే ఉద్యోగం భాయం అయ్యే లోపల తమిళంలో ఒక పరీక్షలో ఉత్తీర్ణులు కావలసి వుంటుంది.

గత సెప్టెంబర్‌లో తిరువతి సమావేశంలో ప్రాంతీయ స్థాయిసంఘం చేసిన నిర్ణయాలను ప్రాంతీయ సమితి ఆమోదించింది. రాష్ట్రంలోని ఒకమంత్రి నిర్వహించే పరీక్షలో ఉత్తీర్ణులయ్యేవారే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలకు అర్హులనే నియమాన్ని రద్దు చేసేందుకు మటుకు సభవారు నిర్ణయించారు.

రైల్వేశాఖ తరఫున పాల్గొన్న ఉపమంత్రి శ్రీ ఎస్. వి. రామస్వామి మాట్లాడుతూ పరుర్వ ప్రణాళికలో కొత్త రైలుమార్గాల నిర్మాణానికి యింక ప్రతిపాదనలు రూపొందించలేదని, ఇదిమిద్దమైన ప్రాజెక్టులు, ఖనిజసంపద వినియోగావకాశాలు, కీలక ప్రదేశాలు పరుపాయాలు దృష్టిలో పెట్టుకొని నిర్ణయాలు చెయ్యడం జరుగుతుందని వెల్లడించారు.

శాస్త్రి విజ్ఞప్తి

శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి తన ప్రారంభోపన్యాసంలో దేశం అనుక్షణం అప్రమత్తతతో వుండవలసిన అగత్యాన్ని వివరించారు.

"చైనా సేనలు తరలిపోతున్నట్లు వార్తలు కొన్ని వేరుతున్నా లాపోలేదు, టిబెట్ నుంచి చైన్య సమీకరణ జరుగుతున్నట్లు సమాచారం అందింది. అన్నిరకాల ఆయుధాలను పోరాటదళాలను చైనీయులు సమీకరిస్తున్నట్లు కూడా తెలుస్తున్నది" అని శ్రీ శాస్త్రి అన్నారు.

భారత్ తన రక్షణదళాల పటిమను వృద్ధి చేసేందుకు పాటుపడుతున్న కృషిని ప్రశంసించారు.

బుధగంటల సమావేశానంతరం శ్రీ శాస్త్రి విలేకరులతో ముచ్చటిస్తూ దేశంలో ఏర్పడిన అత్యవసర పరిస్థితి గురించి కూడా ప్రాంతీయ మండలి సమావేశంలో చర్చించినట్లు వెల్లడించారు. పౌర రక్షణ గురించి ప్రధానంగా చర్చ జరిగినట్లు వెల్లడించారు. పౌర రక్షణకు వాలంటీర్‌దళం నిర్మించి శిక్షణ నివ్వేందుకు నిర్ణయం జరిగినట్లు తెలియజేశారు.

నదీలోయప్రాజెక్టుల సమష్టి నిర్వహణపై చర్చ వచ్చేసమావేశానికి వాయిదావేసినట్లు ఒక ప్రశ్నకు జవాబిచ్చారు.

దక్షిణమండల రాష్ట్రాలన్నీ హోంగార్డుల నిర్మాణానికి సమ్మతించినవని, ఇందుకు సంబంధించి చట్టం అమలుకాగలదని వెల్లడించారు. కొన్నిరాష్ట్రాలు ఈవరకే అమరమైనచట్టం అమలుపరచి వున్నవన్నారు.

రైతిల్ వినియోగం, అగ్నిప్రతిఘటన, రక్షణ, ప్రథమచికిత్స మున్నగువాటిలో హోంగార్డులకు శిక్షణనివ్వగలరని తెలియజేశారు.

సమిష్టి రిజర్వుపోలీసు దళం నిర్మాణం

కన్యాకుమారి, డిసెంబర్ 30: దక్షిణ మండల పోలీస్ ఇన్‌స్పెక్టర్స్ జనరల్ కమిటీ అందజేసిన నివేదికను నేడిక్కడ దక్షిణ ప్రాంతీయ మండలిలో ఆమోదించడంతో ఆంధ్రప్రదేశ్, మద్రాసు, మైసూర్, కేరళలను కలిసి అనగా దక్షిణమండలానికి సమిష్టి రిజర్వుపోలీస్ దళం ఏర్పడినట్లయినదని అధికార ప్రకటన వెలువడింది.

వివిధ రాష్ట్రాల ప్రజల ఆచార వ్యవహారాలకు అలవాటుపడి వుండడానికి వీలుగా ఈ పోలీసుదళానికి సమష్టి పద్ధతిపై శిక్షణ నివ్వాలని ప్రాంతీయ మండలి సిఫారసు చేసింది.

మద్యనిషేధంపై ఒకే విధానం

కన్యాకుమారి, డిసెం 30: దేశం మొత్తంపై మద్యనిషేధం విషయంలో ఒకే విధానం అనుసరించబడడానికి వీలుగా అందరు ముఖ్యమంత్రులు వీలైనంత త్వరగా సమావేశమై సమాలోచనలు జరపాలని లేఖలు వ్రాసినట్లు దేశీయాంగశాఖ మంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి నేడిక్కడ విలేకరుల గోష్ఠిలో వెల్లడించారు.

రూపాశ జనవరి 20 న జరిగే ఢిల్లీలో ఈ సమావేశం జరుగవచ్చునని మాత్రం చెప్పారు.

కేరళ గవర్నర్ శ్రీ వి. వి. గిరి, శ్రీ శాస్త్రితో నేడు సంభాషించారు.

త్వరితగతిని ఆహారోత్పత్తికార్యక్రమాల అమలుకు ఏర్పాటు

వ్యవసాయ గణాంక శాస్త్రజ్ఞుల సహకారం కావాలని పాటిల్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, డిసెంబరు 30: కోరు ఆహారోత్పత్తి కార్యక్రమాలు 'సత్వరమంట ప్రణాళికగా తిరిగి రూపొందించ బడ్డాయని, దీనివి అత్యంత మేలుతో నిర్వహించవలసి యున్నదని కేంద్ర ఆహార, వ్యవసాయశాఖల మంత్రి, శ్రీ ఎస్. కె. పాటిల్ నేడిక్కడ వెల్లడి చేశారు.

మన పాయుధసేవలకు, పౌర జనాభాకు దాటివంత ఆహార, వస్త్ర తదితర అవసరమున్నదుంచు సరాసరి చేయవలసి యున్నదని వారన్నారు. భారత వ్యవసాయ గణాంకసంఘం 16 వ వార్షిక సమావేశానికి ప్రారంభోత్సవం చేస్తూ వారీ విషయాలు చెప్పారు.

దేశానికి ఆహారధాన్యాలు, కాయధాన్యాలు, కూరగాయలు, చమురుగింజలు ఎక్కువగా కావల్సి యున్నదని వ్యవసాయ గణాంగవేత్తలు మారిన పరిస్థితులకు తగిన విధంగా పంట ఉత్పత్తి పథకాలను పునర్వ్యవస్థీకరించవలసి వుంటుందని వారు తమతమ ప్రాంతాలలో ఉత్పత్తి విధంగా ఉన్నదీ శాస్త్రీయంగా కొన్నిప్రాంతాలలో పంటలు ఎక్కువగానుండి తమ ప్రాంతాలలో తక్కువగా వండటానికి కారణాలేమిటో పరిశోధించి కార్యతంగా ఉత్పత్తిని పెంచవలసిన క్రమబద్ధమైన కృషి చేయాలని వారు కోరారు.

వివిధ మార్గాలలో వ్యవసాయాన్ని అభివృద్ధి పఱచవలసిన ఒకమన్రగ గణాంక ప్రతిపదికను ఏర్పాటు చేయవలసిన అవసరాన్ని శ్రీ పాటిల్ నొక్కి చెప్పారు.

ప్రస్తుత అత్యవసర పరిస్థితిలో దరల వైపరీత్యాలపై నిరంతర పరిశీలనకు వ్యవసాయ సరకుల ధరలపై లెక్కలు తీసుకోవటం అవసరమని వారన్నారు.

ప్రారంభంలో మంత్రి డా. ఎం. ఎస్. రందవా అధ్యక్షస్థానం వహించారు. భారత జనాభాలెక్కల కమిషనర్, రిజిస్ట్రార్ జనరల్, శ్రీ వి. మిత్రా కూడా ఉపన్యసించారు.

చౌ సమాధానం

టోక్యో, డిసెంబరు 30: ప్రధాన మంత్రి శ్రీ చౌఎన్‌లాయ్ డిసెంబర్ 1 న వ్రాసిన లేఖకు చైనా ప్రధాని శ్రీ చౌ ఎన్ లై సమాధానం వ్రాశారని మనచైనా వార్తాసంస్థ ప్రకటించింది. అయితే శ్రీ చౌ లేఖలోని వివరాలను మాత్రం వెల్లడించలేదు.

భారత విదేశాంగ వ్యవహారాల శాఖకు చైనా విదేశాంగశాఖ డిసెంబర్ 29 న వ్రాసిన పత్రాన్ని పెకింగ్‌లో నేడు ప్రకటించారు.

ఈ లేఖను చైనా విదేశాంగ కార్యాలయం పెకింగ్‌లోని భారత రాయబార కార్యాలయానికి అందజేయు బడ్డట్లు యీ వార్తా సంస్థ పేర్కొన్నది.

ఎక్కువ పాలు! ఎక్కువ వనస్పతి!

ప్రతి వ్యక్తి సంపూర్ణమైన పోషణ పొందాలంటే యితర ఆహారమునకు పైగా రోజూ కనీసము 280 గ్రాముల పాలు త్రాగాలని ఆహార పోషణ నిపుణులు సిఫార్సుచేస్తారు. ప్రోటీనులు, ఖనిజ లవణములు, విటమినులు మరియు శుద్ధ పదార్థములు అన్నీ కలిగిన పాలు సంపూర్ణమైన ఆహారము. కాకాహారులకు ఎంతో అవసరమైన జంతు సంబంధమైన ప్రోటీనులు ఒక్క పాలనుండి లభించాలి. దురదృష్టవశాత్తు, మన దేశములో త్రాగుటకూ, పాల తయారులను చేయుటకూ తలం ఒక్కింటికి రోజుకు మొత్తమ 140 గ్రాముల పాలు మాత్రమే లభిస్తున్నాయి. మూడవ ప్రణాళిక అంతకు కూడ 145 గ్రాముల పాలు మాత్రమే లభిస్తాయి.

కనీస పౌష్టికములు పెరుగుట వలన మరియు హెచ్చు ఆదుపక డెయిరీల ఏర్పడుట వలన త్రాగుటకు ఎక్కువ పాలు

లభిస్తాయి. ఇది జనులంతే కాకుండా పాలు సరఫరాచేసేవారికి కూడ మంచిదే. ఎందుకంటె, పాల తయారులను అమ్మేదాని కంటె పాలను అమ్ముట వారికి ఎక్కువ లాభసాటియైనది.

అయినా, ఫాలను ఎక్కువగా త్రాగడము మొదలుపెడితే నెయ్యి తక్కువ అవుతుంది. ప్రపంచమంతటా అభివృద్ధిగాంచిన దేశములలోవలె మన దేశములోకూడ నెయ్యివంటి పేర్కొన్న శుద్ధ పదార్థమునకు ఎక్కువ అవుతున్న గిరాకీని క్రమంగా వనస్పతి తీరుస్తుంది. డెయిరీ పరిశ్రమను బాగుగా నిర్వహించ బడుతున్న వెన్న సమృద్ధిగాగల డెన్మార్క్ మరియు హాలెండులోకూడ వనస్పతివంటి పేర్కొన్న కాక శుద్ధ పదార్థమే ఎక్కువగా వాడబడుతోంది. విటమినులు కలిగిన వనస్పతి శుద్ధమైన పాల శుద్ధ పదార్థములగు వెన్న, నెయ్యివలె సరిసమానముగా పోషకమైనది. అంతేకాకుండా, సులభముగా లభించే కాకనూనెల నుండి తయారుచేయబడుతున్నది కనుక వనస్పతి ఎంతో పొదుపైనది కూడా.

వనస్పతి మరియు అటువంటి శుద్ధ పదార్థములు ప్రపంచమంతటా వాడబడుతున్నాయి!

ఇంకా వివరములకు యీ అడ్రసుకు వ్రాయండి:
ది వనస్పతి మ్యాన్యుఫేక్చరర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా,
ఇండియా హౌస్, ఫోర్త్ ఫ్లోర్,
బొంబాయి-1
SWT VMA-3904

భారత ప్రభుత్వము - ప్రీమియం బహుమతి బాండ్లు, 1963

ప్రతి బాండుకు ప్రీమియం యివ్వబడును. బహుమతి సొమ్ము హెచ్చింపబడెను.
1963 జనవరి 1 వ తేదీనుండి రు. 100/- మరియు రు. 5/- విలువగల బాండ్లుగా లభించగలవు.

జారీ: 1963 జనవరి 1 వ తేదీనుండి ప్రీమియం బహుమతి పత్రాలు, 1963, క్రింది తోట్లలో, అమ్ముకమునకు లభించును:

(i) బొంబాయి, కలకత్తా, న్యూఢిల్లీ, మద్రాసు, బెంగుళూరు మరియు నాగపూరులలోని రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియాఆఫీసులు; (ii) ప్రభుత్వ ట్రెజరీ వ్యాపారము చేయు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచీలు మరియు నాటి అనుబంధ బ్యాంకులు; (iii) పటము (i) మరియు (ii) లలో తెలుపని ఇండియాలోని ట్రెజరీలు మరియు సబ్-ట్రెజరీలు; మరియు (iv) పోస్టు ఆఫీసులు & డిపార్టుమెంటల్ సబ్-పోస్టాఫీసులు.

పొరం మరియు విలువ: పత్రములు తిరగతులను రు. 100/- మరియు రు. 5/- లుగా రెండు విధముగా ఒకగుబడి, అని పేర్ పత్రముల విధముగా నుండును. వాటిని కొనుటకు దరఖాస్తులు అవసరపరము.

విడుదల చేయబడు విలువ మరియు బహుమతులు: రు. 5/- & రు. 100/- పత్రములకు కొనినతో బాగు పంక్తుల తర్వాత యీ పత్రములను మొదటిదానికి 50 వ. పి.కు మరియు అతర్వాతదానికి రు. 10/- లను ప్రీమియముతో పాటు పత్రములను తిరిగి చెల్లింపబడును. ఈ ప్రీమియముతో పాటు 1964 లో జరు అతర్వాత భారత ప్రభుత్వంచాన నిర్ణయించిన తేదీలలో జరుగబోవు బహుమతుల 2 డ్రాలలోను అమ్ముబడిన ఒక్కొక్క పత్రము పాల్గొనుటకు అర్హత కలదు.

ఒక్కొక్క తరగతిలోను విక్రయింపబడిన ఒక్కొక్క కోటి రూపాయల విలువగల పత్రాలకు బహుమతులుగా దిగువ తెలిపిన విధముగా రెండు డ్రాలలోను యివ్వబడును.

రు. 100/- విలువ

1	బహుమతి	రు. 50,000		...	రు. 50,000
2	బహుమతులు	రు. 25,000	ఒక్కొక్కటి	...	రు. 50,000
5	బహుమతులు	రు. 10,000	ఒక్కొక్కటి	...	రు. 50,000
10	బహుమతులు	రు. 5,000	ఒక్కొక్కటి	...	రు. 50,000
75	బహుమతులు	రు. 2,000	ఒక్కొక్కటి	...	రు. 1,50,000
150	బహుమతులు	రు. 1,000	ఒక్కొక్కటి	...	రు. 1,50,000
243	మొత్తము				రు. 5,00,000

రు. 5/- విలువ

1	బహుమతి	రు. 15,000		...	రు. 15,000
2	బహుమతులు	రు. 10,000	ఒక్కొక్కటి	...	రు. 20,000
10	బహుమతులు	రు. 5,000	ఒక్కొక్కటి	...	రు. 50,000
25	బహుమతులు	రు. 2,000	ఒక్కొక్కటి	...	రు. 50,000
200	బహుమతులు	రు. 1,000	ఒక్కొక్కటి	...	రు. 2,00,000
330	బహుమతులు	రు. 500	ఒక్కొక్కటి	...	రు. 1,65,000
మొత్తము 568					5,00,000

ఒక కోటి రూపాయలంటే అదనపుగా అమ్ముకము మొత్తము కన్నిపరకాండల బహుమతుల మొత్తము దాటుతూ పెంచబడి, తిరువిధముగ అదన బహుమతులుగా పంచబడును. తూచిదిగువగా కనులు కొనబడిన మొత్తము బహుమతుల సంఖ్య పరిమితంగాపంచిన బాండ్ల అమ్మకం పొందు పెరిగేకొద్ది బహుమతుల సంఖ్యకూడా పెరుగగలదు. బహుమతుల తాలూకు 'డ్రా' భారత ప్రభుత్వంవారి పర్యవేక్షణలో జరుగబడును. అమ్ముబడిన పత్రాలలోనుంచి మే బహుమతులకు అర్హతగలవి. ఏ బాండుకుకూడా, ఒక్కొక్క డ్రాలో ఒక బహుమతికంటే అధికము పొందుటకు అర్హతలేదు. అమ్ముబడిన బాండుకు బహుమతి వచ్చినట్లయితే, అటాటి డ్రాలో చేయబడిన తేర బహుమతి పొందిన బాండు కొంటుంటే డ్రాలో కొంటుంటే బాండ్లు మొదటి సంఖ్యకు పదగా బహుమతి అందజేయబడును.

బహుమతి పొందిన బాండు బహుమతి పొందిన బాండు పొందిగుణుల పేరు. ఈ కొయిమాలో కూడా బాండుమ జతపర్చి (దీపా పెంటు పత్ర-పోస్టు ఆఫీసులలో కాక) బాండ్ అమ్మే పైన తెలిపిన మే ఆఫీసులలో కొనా దాఖలులోగా తమ్ముకు. పదను కొయిమాను సిఖ్యా బ్యాంక్ ఆఫ్ ఇండియాకు అనుబంధపడిన తగు బ్యాంకు, స్టేయిము అందజేసిన ఆఫీసుద్వారా బహుమతి మొత్తము పొందిందబడును. బహుమతి మొత్తముతో పాటు బాండు కూడా బాపసు చేయబడును.

బహుమతి పొందిన సంఖ్యల ప్రచురణ: అగాను 'డ్రా' అయిన వెంటనే వీలయ్యే త్వరలో బహుమతి పొందిన బాండ్ల నెంబరు ఇండియాలో నెలలో లోను ప్రకటింపబడును.

పన్ను విధింపులో తగ్గింపులు: బహుమతి మొత్తము, బాండ్ల మీది ప్రీమియం, పిలికి రెంటికి 1961 ఆదాయపుపన్ను చట్టం ప్రకారం పన్నులు విధింపబడవు.

అనుబంధ చెల్లింపులు: ఈ బాండ్ల అమ్మకము 1963 డిసెంబరు 31 వ తేదీకరకు జరుగును. కాని ప్రభుత్వము వారి యిష్టానుసారం కాలపరిమితి పొడిగింపబడవచ్చును.

పూర్తి వివరములు: పూర్తి వివరములకు ప్రభుత్వమువారి నోటిఫికేషను నెం. 25(41)-NS/62 తేదీ 1962 డిసెంబరు 1 వ తేదీనుండి కోటిఫికేషను 5 చూడగోరదగినవి. దీని కోటిలు బాండ్లు అమ్మే ఆఫీసులందు ప్రదర్శింపబడియున్నవి.

చైనాతో భారత్ 'అహింసా' సమరం

విజ్ఞాన శాస్త్రవేత్తల సభలో ప్రధాని నెహ్రూ విశదీకరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 30:

చైనా దండయాత్ర సమస్యను భారతదేశం తన యావచ్ఛక్తితో, ధైర్యస్థయిర్యాలతో ఎదుర్కోవాలనీ, అయితే అదే సమయంలో భయవిద్వేష రహితంగా శాంతికోసం నిరంతర యత్నం చేస్తూనే వుండాలనీ ప్రధాని నెహ్రూ నేడిక్కడ ఉద్ఘాటించారు.

భారత జాతీయ విజ్ఞానశాస్త్ర పరిషత్ సాంవత్సరిక సమావేశంలో ఉపన్యసిస్తూ ప్రధాని ఇంకా ఇట్లా అన్నారు: చైనాకు ప్రతిగా మనం యుద్ధప్రయత్నాలు చేయుటవి, మన శాంతి పద్ధతులకు అనుగుణమే. ఈ యుద్ధం మనమీద బలవంతాన రుద్దివేయబడింది భయంవల్ల ఒక దోష్టానికి లొంగిపోతే, అత్యమూల్యమైన దానిని వదులుకొన్నట్లే, అంతరాత్మను అమ్ముకొన్నట్లే. దెబ్బకు గురి అయినప్పుడు ఏమి చేయాలన్నది శాంతివాదుల మనకొనేవారికి కూడా ఒక చిక్కు సమస్యే. మేమం శాంతివాదులంకాము. అయినా మనకు యుద్ధం అన్నా, దాని పర్యవసానాలన్నా చాలా అయిష్టం. శాంతియుత పద్ధతులంటే చాలా ఇష్టం.

శాంతివాదులలో అగ్రగణ్యుడయిన మహాత్మా గాంధి, హింస ఏ రూపంలోనైనా పనికి గర్హ్యమేనని, అయితే లొంగిపోవటం అంతకంటే హీనమని, పిరికితనం పనికిరాదని ఎప్పుడూ, పదేపదే చెబుతూ వుండేవారు. దౌష్ట్యానికి దాసోహమనటమో, దౌర్జన్యానికి దిగటమో రెండేమార్గాలు వున్నప్పుడు 'కడ్డం పుచ్చుకుని కదులు' అని మహాత్మాగాంధి చెప్పి వున్నారు.

ఇదంతా ఎందుకు చెబుతున్నానంటే, చాలా మంది ఎదురైన పరిస్థితిని ఎదుర్కొనే ధైర్యంలేక, శాంతివాదులమని కబుర్లు చెబుతూ వుంటారు. అదికూడదని చెప్పేందుకే మహాత్మాగాంధి హింసతోకూడిన మనకేమీ చేసేపరుగాదు. అయిన క్రియాపరుడైన శాంతివాది శాంతివాదులు పల్లింపటంతో తృప్తిపడే వ్యక్తికాదు. ఈ రెండు రకాల శాంతివాదులనూ మనం స్పష్టంగా వెలుగుకోవాలి. క్రియాపరుడైన శాంతివాది శాంతియుతంగానే అయినా, దౌష్ట్యాన్ని ఎదుర్కొని పోరాడుతాడు. రెండవరకం శాంతివాది దౌష్ట్యస్థితిని కొనాట్యం చేస్తాడు. మనం ఎప్పుడూ చైనా దండయాత్ర దౌష్ట్యాన్ని ఎదుర్కోవాలి. మన హృదయాలలో ద్వేషం లేకుండా హింసాభావం లేకుండా, అయినా పటిష్టంగా ఈ దౌష్ట్యాన్ని ఎదుర్కోవాలి.

విజయం మనదేనమంటోనాకెటువంటిసందేహం లేదు.

మిమ్మల్ని శ్రీ నెహ్రూగారు ప్రస్తుత అవాంతర పరిస్థితిలో విజ్ఞానశాస్త్రవేత్తలు, తదితరుల పాత్రను గురించి ప్రసంగించారు. మన కెదురైనటువంటి సమస్య మనకు చాలా ముఖ్యమైనదన్నటాట నిజమే. కాని అణ్వాయుధాల యుద్ధంయాపేక్షా ప్రపంచమంతటనీ ఎదుర్కొంటున్న మరో సమస్యను కూడా మనం దృష్టిలో నిడుకొని, దాని పరిష్కారానికి కూడా ప్రయత్నించాలి. పీక్షణాన ఏమి మూడుతుందో నన్నేభయంతో కొట్టు మిట్టాడుతున్న ప్రపంచంలో మనం వున్నాము. ఈ పరిస్థితిలో అన్ని దేశాలూ నిరాయుధీకరణ చేయటం తప్ప మరోమార్గం లేదని గ్రహించాలి. విజ్ఞాన శాస్త్రాభివృద్ధి ఫలితంగా శాంతియుత పద్ధతులలోనే ప్రపంచానికి కావలసినవన్నీ సమకూరుతున్న ఈ సమయంలో సమరం అనేది ఒక మహాపరాధం, విజ్ఞానశాస్త్రం అంతర పరిస్థితులతో అద్భుతమైన అభివృద్ధిని సాధించటం పరిపాటి. మనదేశంలో కూడా అటువంటి తటస్థిస్తే ప్రస్తుత క్లిష్ట పరిస్థితి వల్ల ఒనగూడిన పర్యవసానాలలో అదొకటి కాగలదు. విశ్వవిద్యాలయాలలోని విజ్ఞాన శాస్త్రవేత్తలు, ఆచార్యులు పరిపాలనా సంబంధమైన పరిధులు విస్తరిస్తూ వుంటారు. అది అవసరమే అయినా, పరిశోధనాకార్యం మరింత అవసరం అన్నది వారు గుర్తించాలి. ఈ అవాంతర పరిస్థితి అయినా వారిని పరిశోధనలు పురికొల్పుతుందని ఆశిస్తాను.





గంటల పంచాంగం

శ్రీ అభిక్రుతు సం॥ పౌష శు॥ షష్ఠి 1963 సం॥ జనవరి 1 మంగళవారం సూ॥ షష్ఠి రా. 9-33 పూర్వాభాద్ర రా. 4-57; వర్జ్యం ప 11-54 ల 1-25 కు.

శు॥ సప్తమి జనవరి 2 బుధవారం సూ॥ సప్తమి రా. 7-34; ఉత్తరాభాద్ర రా॥ 3-16; వర్జ్యం ప. 1-40 ల 3-11 కు.

ఆంధ్రపత్రిక

ప్రతిరోజుని తొలిపరిచిన
కరకర తుప్రదేశము తన మనంబున కగు జా
కొడంబకు దక్కి సేయుటకి
నికాలుజలము కరమకర్మపథకముం జెల్లన్.
(మహాభారతము)

శ్రీ శుభకృతు సం॥ పౌష శు॥ షష్ఠి
మంగళవారం

1962

అంతర్జాతీయ రంగంలో సుస్థిరమైన శాంతి స్థాపనకు అశాంతి శిఖలు పొడగట్టకుండా చేసినా ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రశాంతంగా పురోగమిస్తున్న భారతజాతి ప్రజా సౌష్ఠవ్యం, జీవితంలో కల్లోలం తెచ్చిపెట్టిన 1962 సంవత్సరం గడచిపోయింది; 1963 ప్రవేశించింది. కొత్త సంవత్సరారంభంలో కొత్త ఆశలు మోసుకొస్తడం సహజమే అయినప్పటికీ, గత ఏడాది సంఘటనలు, సమస్యలు, అనుభవాలు సమీక్షించి చూచుకున్నట్లయితే రానున్న 12 నెలలు చాలా గడ్డుగా ఉండవచ్చని, ఇంకా క్లిష్టమైన సమస్యలనేకం ఎదుర్కోవలసి రావచ్చని అనిపిస్తుంది.

భారత చరిత్రలో 1962 చిరస్థాయిగా నిలిచిపోతుంది; దేశవ్యాప్తంగా మూడవదఫా సార్వత్రిక ఎన్నికలు పూర్తిఅయి కేంద్రంలోనూ, అన్ని రాష్ట్రాలలోనూ కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏర్పడి పండులకు కాదు; రాజేంద్ర ప్రసాద్ స్థానే తత్వవేత్త డా॥ రాధాకృష్ణన్ రాష్ట్రపతి అయినందుకు కూడా కాదు. రెండు వేల ఏళ్లబట్టి ఇరుగు పొరుగు రాజ్యాలుగా స్నేహ సామరస్యాలతో జీవిస్తున్న భారత చైనాలమధ్య కార్చిచ్చు రగిల్చిన సంవత్సరం గాబట్టి దీనికింత ప్రాముఖ్యం. బ్రిటిష్ దాస్య శృంఖలాలు విచ్ఛేదం చేసుకుని స్వాతంత్ర్యం సముపార్జించుకున్న 1947 ఎంత ప్రధానమైనదో, చైనా ఉపద్రవం నుండి ఆ స్వాతంత్ర్యాన్ని రక్షించుకోడానికి భారతజాతిని ఒక మహా సంగ్రామానికి సమాయత్తం చేసిన 1962 కూడా అంత ప్రధానమైన క్షణే. అగ్నిపరీక్షమైనబంగారం కొత్తదనాన్నలు సంతరించుకొన్నట్లే, చైనా దురాక్రమణ జ్వాలలకు గురియైన భారత జాతికు, మత, వర్ణ, వర్గ విభేదాలనే కల్మషాలను పరిహరించుకుని, శత్రు దుర్నిరీక్ష్యమైన సమైక్యతను చరిత్రలో మొదటి సారిగా సాధించుకున్నది. చైనా కాకాలికంగా యుద్ధాన్ని విరమించి కొంత వెనుకకు తగ్గుతున్నా, భారతదేశం తమకు లొంగి రాకపోతే, ఈ యుద్ధ విరమణ 'అస్థిరమని' మరోవంక హెచ్చరిస్తున్నది. ఆరు తటస్థ రాజ్యాలు భారత చైనాలమధ్య సామరస్యంకోసం సాగిస్తున్న చర్చలు ఎంతవరకు ఫలిస్తాయో ఎవరూ చెప్పలేకుండా ఉన్నారు. కనుక దురాక్రమణ, దురాక్రమణ తత్వము వదులుకోని చైనాతో మళ్లీ మనకు యుద్ధం తప్పకపోవచ్చు. ఈ ప్రమాదాన్ని గ్రహించి అప్రమత్తులమై ఉంటూ, సమైక్యతను నిలబెట్టుకోగలిగినట్లయితే, మన స్వాతంత్ర్యాని కడే శ్రీరామరక్ష.

ఇక అంతర్జాతీయ రంగంలో మరో ఘోరవిపత్తు తప్పిపోయిన సంవత్సర మిది. క్యూబాసమస్య వల్ల అణ్వస్త్రయుద్ధం జరుగకుండనే హడలిపోయిన ప్రపంచం కెనడీ కృశ్చేవ్‌ల దూరదృష్టి, సమయస్ఫూర్తి, రాజకీయ వేత్తృత్వాల ఫలితంగా సంతోషంతో ఒక్క నిట్టూర్పు విడిచి వారి శాంతివాంఛకు జోహారు లర్పించింది. అగ్రరాజ్యాలైన అమెరికా రష్యాలకు అణుయుద్ధపు దారుణ ఫలితాలెలా ఉండేదీ తెలిసిపోయింది కనుక నాశనకారియైన యుద్ధం ఇక ఎన్నటికీ రాకపోవచ్చనే ఆశాకిరణాలు పొడగట్టాయి. బెర్లిన్ సమస్య ఉద్రిక్తతకు కారణీయక పోవడానికికూడా ఇదే కారణం. అయితే పరిష్కారం కుదరక వేధిస్తున్న నిరాయుధీకరణ అణ్వస్త్రపరీక్షల నిషేధం సమస్యలు ఇంకా అలాగే ఉన్నవి. ఏది ముందు ఏది వెనుక అని కాకుండా ఈ రెండింటికీ సంబంధించిన సమగ్రమైన ఒప్పందం కుదిరితే ఇక శాంతిని గురించి ప్రపంచానికి పరిపూర్ణమైన విశ్వాసం ఏర్పడుతుంది.

ఆఫ్రికాలో అల్జీరియా స్వాతంత్ర్యం పొందడంతో ఫ్రెంచి వలసరాజ్యాధిపత్యం అంతరించినట్లయింది; బ్రిటిష్ వలస రాజ్యాధిపత్యం కూడా అంతరించిపోతున్నట్లే. పోగా ఇంకా మిగిలి ఉన్నది అంగోలా, మొజాంబిక్‌లలో పోర్చుగల్ ఆధిపత్యం. వీటి స్వాతంత్ర్యానికి సమితి కృషిచేస్తున్నందున అనతికాలంలోనే పోర్చుగల్ ఆధిపత్యానికి కూడా భరతవాక్యం తప్పదు.

మాసవుడి అంతరిక్ష పరిశోధన నిర్విరామంగా సాగుతునే ఉన్నది. ఈ ఏడు అమెరికా ప్రయోగాలలో ప్రధానమైనవి రెండు. ఒకటి టెలిస్టార్. ఇది టెలివిజన్ ప్రసారాలను దేశదేశాలకు పంపగలిగినది. రెండవది శుక్రగ్రహానికి ప్రయోగింపబడినమారినర్ II. దీనిని ఆగస్టు 25 న ప్రయోగించగా డిసెంబరు 14 వ తేదీ నాటికది 18 కోట్ల 20 లక్షల మైళ్ళు అంతరిక్షంలో ప్రయాణించి శుక్రగ్రహానికి 26 వేల మైళ్ళ దరిదాపులకు వచ్చి ఆ గ్రహంలోని వింతలు విశేషాలు భూమండలానికి పంపింది. శాస్త్రజ్ఞుల కీర్తి ప్రశంసలు పొందిన ఇంతటి అద్భుత ప్రయోగాన్ని విజయవంతంగా సాధించిన ప్రతిష్ఠ అమెరికాకు దక్కడం విశేషం.

మన రాష్ట్రానికి సంబంధించి సంతమటుకు కూడా 1962 చాలా ప్రధానమైనదనే చెప్పాలి. మనరాష్ట్ర అగ్రనాయకులలో ఒకరైన శ్రీ సంజీవయ్య అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షుడని స్వీకరించారు. అంతవరకూ ఆ పదవిలోఉన్న శ్రీ సంజీవరెడ్డి విరమించి, తిరిగి ఆంధ్రరాష్ట్రముఖ్యమంత్రిఅయినారు. సంజీవయ్య అధ్యక్షతన కాంగ్రెస్ కొంత పటిష్ఠమైనట్లే, సంజీవరెడ్డి హయాంలో-ఇప్పటి అవాంతర పరిస్థితివల్లగాని, మరే కారణాలవల్లగాని, వర్గాలు తగ్గి ప్రభుత్వం స్థిరత్వాన్ని పొందించింది. 1961 నుండి, రాష్ట్రప్రభుత్వాన్ని ప్రజలను పీడిస్తూ వచ్చిన, నదీజలాల వివాదంపై సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినా, ఈ సమస్యపరిష్కారాని కదే హేతుకారిగా లేదు. ఈవివాదం ఇలాఒక వైపుసాగుతున్నా, మరో వైపు ఎగువనీ లేరు, పంకధార ప్రాజెక్టుల రగడా తీరి ఆంధ్ర ఒరిస్సా ప్రభుత్వాల మధ్య ఒప్పందం కుదరడం గమనార్హం. సంజీవరెడ్డి, పట్నాయక్‌ల కార్యదక్షత ప్రశంసనీయం.

ఇక శాసనసభా నిర్మాణరంగంలో, రైతాంగాన్ని కృంగదీసేట్లుగా, అదనపుశిస్తుభారాన్ని పెంచుతూ మొండిపట్టుదలతో ప్రభుత్వం శాసనాన్ని రూపొందించడం చెప్పుకోదగ్గవిశేషం. ఆదరాబాదరాశాసనంచేసితర్వాత, ప్రజలు, ప్రతిపక్షాలు సమష్టిగా సాగించిన ఆందోళనకు తలఒగ్గి, చట్టాన్ని సవరిస్తూ మరో శాసనం చేయడం ప్రభుత్వ దూరదృష్టిలోపానికి కారణంగా నిలుస్తుంది.

మొత్తంమీద 1962 సంఘటనాత్మకమైన సంవత్సరం. మనకు అనేక చిక్కుసమస్యలు తెచ్చిపెట్టింది. అన్నింటికన్నా పెద్ద సమస్య చైనా దురాక్రమణ సమస్య. ఈసమస్యలన్నీ 1963లో తీరిపోతాయో, లేక సమస్యలు గానే మిగిలిపోతాయో భవిష్యత్ పరిణామాలవల్లగాని తేలదు.

1963 జనవరి 1 నుండి అంటు పరగల్లోని పెరిపోను తండాదార్లు చేసే తిరోగ్రామం బిల్లులను (బ్రాంచ్‌లాన్ బిల్లులో పాటు పెరిపోనుల జిల్లా మేనేజరు సమాలు చేస్తారు.

సింహావలోకనం

కృష్ణమీనన్ భవిష్యత్తు

* శ్రీకృష్ణ భాటియా *

శ్రీ నెహ్రూ మూడిరి తరుకు జపారం గంగామూర్ఖాలదేవారుగాని, విదేశవ్యవహార ప్రతినిధులకు అన్ని గోప్యలు మంజూరుచేసే వారుగాని ఎవరైనప్పటికీ అప్పుడప్పుడు ఏదిగా కొంత రాజీకయ గందర గోళాన్ని నివారిస్తారుబారు.

క్రిందటివారం ఒక విశేషంలో మూర్ఖాడుకూడా, భారత, పాకిస్తాన్‌పై ఇప్పుడు అలముకొనివున్న విషాదకరమైన వాతావరణాన్ని తప్పించి 'భారత, పాకిస్తాన్ సమస్యను గురించి ఆయన మూర్ఖాడారు. ఆయన చేసిన ఈ మాటనకు ఎక్కడెక్కడనుంచో కొట్టవచ్చినట్లు ఎన్నో నిరసనలు వినవచ్చాయి. పాకిస్తాన్ పీర్యాటుకు స్వయంగా ప్రధాన మంత్రి జాదుయలని అధ్యక్షుడు అయూబ్ ఖాన్ గూడా పరమ ఆసంతృప్తమైన వివరణ చేశారు.

శుక్రవారం మళ్లీ ఒక విదేశ పత్రికా కథనంతో మూర్ఖాడుకూడా శ్రీ కృష్ణమీనన్ భవిష్యత్తును గురించి ఏవో ఊహాగానాలు చేశారు. పార్లమెంటు సమక్ష సమావేశం అవుతున్నప్పుడు కాంగ్రెస్ పక్షాలు కొంపలు వెళ్లగొట్టుకుతూ అప్పుడే కొన్ని ప్రశ్నలు అడిగి ఉండేవారు. అంతటితో పోనీయకుండా వారి ప్రియమైన అయుధాన్ని వెలికితీసి, మళ్లీ ఒక సంకటాన్ని ఉద్యమాన్ని ప్రారంభించి ఉండేవారు. అంతకంటేకాంగ్రెస్‌లో జరిగేయుద్ధ కాండకు వారి మధ్య పక్షాయుధంలాంటిది.

మన సైన్యాన్ని ఆధునిక పద్ధతులలో తీర్చిదిద్దటంలో మాజీ రక్షణమంత్రి కొంత వరకు కృతకృత్యులైనారని శ్రీ నెహ్రూ అయనను అభినందించినట్లు కొన్ని అమెరికా పత్రికలు ప్రకటించిన ఒక గోప్యనిలబెట్టి తెలుస్తున్నది. శ్రీ మీనన్ తిరిగి ప్రభుత్వంలో రావచ్చునని గూడా ఆయన గోప్యలో మాటాడారట. ఈ మాటన శ్రీ నెహ్రూ యొక్క నిర్ణయాలను నల్లమార్కెటింగా వ్యక్తం చేస్తున్నట్లన్నప్పటికీ శ్రీ మీనన్‌ను రాజీకయంగా తిరిగి ఉన్నతికి తీసుకు రావాలనే ఆలోచన కేవలమార్గం స్పష్ట.అయినప్పటికీ దేశంలోను, విదేశాల్లోను అనేకమంది మన్నులను చీకాకుపరచటానికి అదిచాలు పైగా శ్రీ మీనన్ ప్రత్యర్థులు మళ్లీ కర్రులు సాపెట్టటానికి ప్రారంభిస్తారు.

తనకంటేముందు మంత్రివర్గంనుంచి నిష్క్రమించిన కొందరిమాదిరి మొదలుకుండా ఒక రోట కూర్చునేటట్లు శ్రీ మీనన్ ఆశ పడినా పర్యటిస్తూ, ప్రసంగాలుచేస్తూ, రోమ్ము విరుచుకొని తిరగటానికి తుళ్లి పుచ్చారు. ప్రజల దృష్టిలోపడాలని ఆయన పాకిస్తున్న ప్రయత్నం అలాఉండగా, కిట్టిలో గుసగుసల ప్రచారం ఒకటి బిర్రబాలుగా వినవస్తున్నది. కేవలం పరిస్థితుల బలంవల్ల శ్రీ మీనన్ పదవ్యుతుడైనా కానీ, అనుకున్న దానికంటె తొందరగానే ఆయన మళ్లీ పదవిలోకి వస్తారని ఈ ప్రచారంలోని సారాంశం. శ్రీ నెహ్రూ ఇటీవలి ప్రకటన అలాంటి గుసగుసలకు గొప్ప మద్దతు నిస్తుండనేది నిస్సందేహం.

శ్రీ మీనన్, ఆయన మిత్రులున్నూ చేస్తున్నట్టుగా, యదార్థమైన కారణాలు పరిణామాలను జాగ్రత్తగా గుర్తిస్తున్నవారు మాత్రం మాజీ రక్షణమంత్రికి ఇంకలో తిరిగి మంత్రి కావడం అవకాశం లేదని భావిస్తున్నారు. ప్రజలకు జ్ఞాపకశక్తి తక్కువ. అయినా, నేపథ్యం మరకంపరకను అంతర్యరగా దిన్నరించటం సాధ్యంకాదేమో. శ్రీ మీనన్‌ను తొలగించటానికి అంత గట్టిగా పట్టిన పార్లమెంటు కాంగ్రెసు సభ్యులు, శ్రీ నెహ్రూ వారుకత్యంతో వారికి అదనంగ విశ్వాసం ఉన్నప్పటికీ, అయనను తిరిగి మంత్రివర్గంలో కట్టుకొట్టుకొనికి అంగీకరించకపోగా పార్టీ అధ్యక్షునికి తన ఒత్తిడి తెచ్చిన శ్రీ నెహ్రూ గూడా మంత్రివర్గంలో ఆయనకు స్థానం కల్పించటం, రాజీకయంగా ఆయన చెల్లించవలసిన మూల్యానికి అర్థమైనవనికాదని అనిపిస్తుంది.

శ్రీ టి. టి. కృష్ణమాచారి తిరిగి మంత్రివర్గంలో ప్రవేశించటానికి కొలుగు సంవత్సరాలు పట్టింది. శ్రీ మీనన్ పొందరిపోవటానికి ఇంకా దీర్ఘకాలం పట్టవచ్చు.

* * *

సరిహద్దుల్లో మన రక్షణను కట్టుదిట్టం చేయటానికి దేశంలో మొట్టమొదట పర్యటన ఆ వూరులో మాజీ పదాతి జవానొకడు సేవను ఉపయోగించుకోవాలని ప్రజల్లో పెద్ద సంచలనం జరుగుతోందని, తానికి అధికారులు గూడా వెంటనే తలూపారు. ఆ విధంగా బ్రిగేడియర్ ఇనరల్ యస్. పి. టి. శ్రీనివాస్ రక్షణమంత్రికి ప్రత్యేక సంబంధాలుగాను, ఇనరల్ తిమ్మయ్య కరణ కమాండర్ ఇన్ చీఫ్‌గాను నియమింపబడతారని ప్రతిపాదనలు జరిగాయి.

అయితే తరువాత ఈ విషయంలో ప్రభుత్వం వెనుకటి ఉద్దేశ్యాన్ని మార్చుకున్నట్లు కనిపిస్తుంది. పాత పద్ధతిలోనే జరిగిన మండలి సభ్యత్వానికి మించి వేరేకారణా ఏదీ ఇచ్చే మార్పులను ఇప్పుడు గోకరించటం లేదు.

ఇనరల్ శ్రీనివాస్, ఇనరల్ తిమ్మయ్యల్లాంటి మంచిపట్టుఱ, అనుభవజ్ఞులు అయిన మాజీ పదాతి జవానులను శత్రుగారాల సంహారకులుగా తీసుకోవటం మాంచేందుకు బాగా ఆకర్షణీయంగానే కనిపించినా, అందులో కొన్ని చిక్కులు గూడా గర్భితమై ఉన్నాయి. వారిని చేర్చుకోవటంవల్ల సైన్యంలో అప్పుడు నివసిస్తున్న ఇనరల్స్ యొక్క సామర్థ్యంపై లేనిపోని అభిప్రాయాలకు అవకాశం ఇచ్చినట్లు అవుతుంది.

* * *

గవర్నరు పదవియొక్క ప్రయోజనం పోయిందని భావించి అత్యున్నతమైన ఆ పదవి త్యాగం చేసిన కొద్దిమంది రాజకీయ నాయకులలో శ్రీ యస్ వి. గాడ్గిల్ ఒకరు. రాజ్యాంగక పద్ధతిలో తక్కువకుండా కేంద్ర మంత్రిమండలిలో తక్కువకుండా ఆయన తక్కువ పదవికి రాజీనామా చేశారు. కాబట్టి ప్రజా సంబంధమైన ఒక విషయంమీద అయన ఒక అభిప్రాయాన్ని వ్యక్తం చేసినప్పుడు అవకతవకలు దానిని తుర్యాదగానిచేటట్లు చేసి ఒక కొత్తను అయన పాడియంకుప్పారు.

ప్రభుత్వంయొక్క కైత్యాలను కప్పిపుచ్చుకోటానికి, ఏకీకరణ అనే మాటకున్న సమస్య ఒకటి లేదనిచెబుతూ అయన నిన్న పంజాబ్‌లో నోట్కు చెప్పారు.

అయన ఆలోచనల లోతుపాతుల సంగతి ఎట్లాఉన్నా ఏ విషయాన్నైనా నిర్మొహమాటంగా చెప్పటానికి అయనకు ఆయనకుమే సాటి. కైత్యా కుప్పులో అమాంతం ఒక్కసారి పూడిపోతే ఈ మన్నుకుప్పకు పట్టి మోపుపుదని అయన కాదిస్తున్నట్టు కనిపిస్తుంది.

ఈ ఏకీకరణ అన్నది ఇప్పుడు అన్నదాన సమస్య కాకపోయినా ఒక అది ఎప్పటికీ లేనే లేదని శ్రీ గాడ్గిల్ మూర్ఖాడటం కాదా ప్రమాదకరమైన సంగతి.

—పేట్రియట్ సౌజన్యంతో]

నీఫా లడక్ ప్రాంతాలనుంచి తమ సేనలుఖాళీచేసినట్లుచైనాప్రకటన

1959 నవంబరు 7 నాటి సరిహద్దుకు చేరుకున్నారట

కిబుటు, టాక్సింగ్‌లో పౌరపాలనకు భారతప్రభుత్వం ఏర్పాటు

పెకింగ్, డిసెంబరు 29:

భారతదేశంతోగల తన తూర్పుసరిహద్దున తమ సైన్యాలు ఒక్క తవాంగ్‌లోతప్ప మిగతాచోట్ల 1959 నవంబర్ 7 నాటి వాస్తవిక సరిహద్దుకు అవ్వడే మరలిపోయాయనీ చైనా రక్షణశాఖ పేర్కొన్నది.

తూర్పు సరిహద్దులో (నీఫా)లో సంబంధాలకాలికి ఏయే ప్రదేశాలనుంచి ఉపసంహరణలు జరిగేదీ రక్షణశాఖ ప్రతినిధి మాట్లాడినట్లు జనచైనా వార్తాసంస్థ ప్రకటించింది.

ఇక పశ్చిమ సరిహద్దులో (ఆక్సాయ్) గూడా చిప్‌చాప్‌నది, గల్వాన్‌నది, కోంగ్‌కా లోయ, పాంగాంగ్‌సరస్సు ప్రాంతాల్లోని కొద్దిస్థానాలు మినహా మిగతా ప్రదేశాలనుంచి చైనా సేనలు ఉపసంహరింపబడుతూనే ఉంటాయని అధికారులు చెప్పారు.

తూర్పు సరిహద్దులో (నీఫా) గూడా చిప్‌చాప్‌నది, గల్వాన్‌నది, కోంగ్‌కా లోయ, పాంగాంగ్‌సరస్సు ప్రాంతాల్లోని కొద్దిస్థానాలు మినహా మిగతా ప్రదేశాలనుంచి చైనా సేనలు ఉపసంహరింపబడుతూనే ఉంటాయని అధికారులు చెప్పారు.

మూడురోజులపాటు జరుగుతున్న ఈ సమావేశానికి కేంద్ర పబ్లిసూలంలోని దాదాపు 1250 మంది ప్రతినిధులు హాజరైనారు. జనమంతం మూడవ అధ్యక్షుడు శ్రీ రుయిపేక ఈ సమావేశానికి అధ్యక్షతవహించారు.

పాకిస్తాన్‌తో సమస్య వివాదాలు శాంతియుతంగా పరిష్కరించుకోటానికి భారతదేశం ఎంతో ఆత్రంగాఉండగా పాకిస్తాన్‌మాత్రం ఆలాంటి అభిప్రాయాన్ని వ్యక్తం చేయ కేదని భారత-పాకిస్తాన్ దర్యాప్తులగురించిన తీర్మానం పేర్కొన్నది.

కాశ్మీర్‌సమస్యను ప్రాధాన్యం ఇవ్వకుండా ఈ ఉభయదేశాలమధ్యగల వివాదాలన్నిటినీ ఒకేసారి చర్చకుతీసుకోవాలని జనసంఘం కోరుతున్నది.

వివాదగ్రస్తమైన ఇతరవిషయాలనుంచి కాశ్మీర్ సమస్యకు వేరుచేయటం తప్పనిసరి అని తీర్మానాన్ని ప్రవేశపెడుతూ ఆచార్య బల్‌రాజ్ మధోక్ తెలియజేశారు.

జమ్మూప్రతినిధి శ్రీ ప్రేమ్‌నాథ్ డోగ్రా ఈ తీర్మానాన్ని బలపరుస్తూ జనసంఘ్ సేకరణ ప్రతిపాదకుగాగల ఏ పరిష్కారాన్ని కాశ్మీర్ ఎప్పటికీ ఆమోదించదని చెప్పారు.

చైనాదేశస్థులను ప్రతిమచేయటానికి ప్రభుత్వం అవసరమైన సమస్త సిద్ధాంతాలు చేయాలని చైనాగురించిన తీర్మానం పేర్కొంటోంది.

కాశ్మీర్ సమస్య

పాక్ వైఖరిపై జనసంఘం మహాసభ విమర్శ

కోలకతా, డిసెంబర్ 29: జనసంఘ్ ప్రారంభమైన భారతీయ జనసంఘ వార్షికమహాసభ, భారత-పాకిస్తాన్ వివాదాలగురించి, చైనా దురాక్రమణగురించి రెండు అధికారపూర్వకమైన తీర్మానాలు చేసి ఆమోదించింది.

మూడురోజులపాటు జరుగుతున్న ఈ మహాసభకాలికి కేంద్ర పబ్లిసూలంలోని దాదాపు 1250 మంది ప్రతినిధులు హాజరైనారు. జనసంఘం మాజీ అధ్యక్షుడు శ్రీ రుయిపేక ఈ సమావేశానికి అధ్యక్షతవహించారు.

పాకిస్తాన్‌తో సమస్త వివాదాలు శాంతియుతంగా పరిష్కరించుకోటానికి భారతదేశం ఎంతో ఆత్రంగాఉండగా పాకిస్తాన్‌మాత్రం ఆలాంటి అభిప్రాయాన్ని వ్యక్తం చేయ కేదని భారత-పాకిస్తాన్ దర్యాప్తులగురించిన తీర్మానం పేర్కొన్నది.

కాశ్మీర్‌సమస్యను ప్రాధాన్యం ఇవ్వకుండా ఈ ఉభయదేశాలమధ్యగల వివాదాలన్నిటినీ ఒకేసారి చర్చకుతీసుకోవాలి జనసంఘం కోరుతున్నది.

వివాదగ్రస్తమైన ఇతరవిషయాలనుంచి కాశ్మీర్ సమస్యకు వేరుచేయటం తప్పనిసరి అని తీర్మానాన్ని ప్రవేశపెడుతూ ఆచార్య బల్‌రాజ్ మధోక్ తెలియజేశారు.

జమ్మూప్రతినిధి శ్రీ ప్రేమ్‌నాథ్ డోగ్రా ఈ తీర్మానాన్ని బలపరుస్తూ జనసంఘ్ సేకరణ ప్రతిపాదకుగాగల ఏ పరిష్కారాన్ని కాశ్మీర్ ఎప్పటికీ ఆమోదించదని చెప్పారు.

చైనాదేశస్థులను ప్రతిమచేయటానికి ప్రభుత్వం అవసరమైన సమస్త సిద్ధాంతాలు చేయాలని చైనాగురించిన తీర్మానం పేర్కొంటోంది.

1962 రాష్ట్రంలో కొన్ని ప్రధాన సంఘటనలు

జనవరి 1: కేంద్ర ఆర్థికశాఖామంత్రి హైదరాబాదులో 22 వ అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనానికి ప్రారంభోత్సవము చేశారు.

జనవరి 21: విజయనగరంకర్ణ కోరుకొండలో సైనిక పాఠశాలను ప్రారంభించారు.

ఫిబ్రవరి 13 పశ్చిమగోదావరిజిల్లా చింతలపూడి శాసనసభ్యులు తమ్మిలేటి ప్రాణకష్టాలు ముఖ్యమంత్రి సంజీవయ్యకు చేశారు.

ఫిబ్రవరి 15 ఆంధ్రప్రదేశ్ గిరిజన క్షేమ పథకాల విచారణ సంఘం ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది.

ఫిబ్రవరి 16 మూడవ సార్వత్రిక ఎన్నికల పండగ్రంథం రాష్ట్రంలో పోలింగ్ ఆరంభమైంది.

ఫిబ్రవరి 22: కృష్ణానదిపై రెండవ రైలు వంతెనకు విజయవాడవద్ద పునాది రాయివేశారు.

ఫిబ్రవరి 25: రాష్ట్రంలో మూడవ సార్వత్రిక ఎన్నికలకు పోలింగ్ ముగిసింది.

ఫిబ్రవరి 26: కాకినాడ స్పీకర్ శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు దివంగతులైనారు.

ఫిబ్రవరి 28, ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య తమ మంత్రి మండలి రాజీనామాను గవర్నరుకు సమర్పించారు.

మార్చి 7: రాష్ట్రశాసనసభ కాంగ్రెసు పార్టీనాయకులుగా డాక్టర్ నీలం సంజీవరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు.

మార్చి 11: డాక్టర్ నీలం సంజీవరెడ్డి తమ మంత్రి మండలి సభ్యులపేర్లను ప్రకటించారు,

మార్చి 12 డాక్టర్ సంజీవరెడ్డి నాయకత్వాన ఏర్పడిన మూడవ మంత్రి మండలి ప్రమాణ స్వీకారం చేసింది.

మార్చి 20 శాసనసభ స్పీకర్‌గా శ్రీ కె. వి. కుప్పారెడ్డి ఎన్నిక అయ్యారు. రాష్ట్ర శాసనసభ, శాసన మండలుల సంయుక్త సమావేశంలో గవర్నరు ప్రసంగించారు.

మార్చి 22 రాష్ట్ర ఆర్థికమంత్రి రూ. 2.13 కోట్ల లోటు బడ్జెటును శాసనసభలో ప్రవేశపెట్టారు.

ఏప్రిల్ 29 అఖిలభారత వార్తా పత్రికా సంపాదకుల మహాసభ స్థిరీయా నగరం సమావేశాన్ని హైదరాబాదులో ముఖ్యమంత్రి ప్రారంభించారు.

మే 23 తృతీయ ప్రణాళిక మిగులువున్న జిల్లాల్లో ప్రభుత్వం సమ్మెల కార్యక్రమాన్ని నిర్వహించింది.

జూన్ 14 రాష్ట్రంలో భూమిశిస్తు పెంపుదలకు ఉద్దేశించిన బిల్లును గెజిటులో ప్రకటించారు.

జూన్ 18 శాసనసభ ఆదర్శతుల సమావేశం జరగకపోయింది.

జూన్ 22 ఆర్థికమంత్రి 1962-69 వ సంవత్సరపుబడ్జెటు శాసనసభకు సమర్పించారు.

జూన్ 26 ఆంధ్రప్రదేశ్ భూమిశిస్తు (అదనపు) అసెస్‌మెంట్ బిల్లును సెలక్ట్ కమిటీకి నివేదించారు.

జూలై 3 మెదక్‌జిల్లా సర్దాపూర్ ప్రాథమిక పాఠశాలలో 'కే' సంస్థ అధ్వర్యాన ప్రారంభించబడిన మధ్యాహ్నభోజన పథకానికి భారతదేశంలోని అమెరికా రాయబారి ప్రారంభోత్సవం చేశారు,

జూలై 8 హైదరాబాదు నీటిసరఫరాను పెంపొందించడానికి ఉద్దేశించిన మంజీరా బ్యారేజి పథకానికి ముఖ్యమంత్రి పునాదిరాయి వేశారు.

జూలై 12 హైదరాబాదు పురపాలక సంఘం, రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్‌కు పౌరసన్మానం జరిపింది.

జూలై 14 ఆంధ్రప్రదేశ్ కౌలుదారి బిల్లుకు సంయుక్త సెలక్టుకమిటీకి నివేదించారు.

జూలై 19 హైదరాబాదు ప్రదర్శన మైదానంలో జరిగిన పారిశ్రామిక భవనానికి ప్రధాన మంత్రి శంకుస్థాపన చేశారు.

జూలై 27 హైదరాబాదులో నిర్మించిన వైద్య కళాశాలను మాతృ భవనానికి రాష్ట్రపతి ప్రారంభోత్సవం చేశారు.

ఆగస్టు 2 ఆంధ్రప్రదేశ్ నుంచి ఎన్నికైన పార్లమెంటు సభ్యుల సమావేశం హైదరాబాదులో రెండు రోజులపాటు జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి రాష్ట్రసమస్యలను గురించి పార్లమెంటు సభ్యులకు వివరించారు.

ఆగస్టు 10 వివిధ రాష్ట్రాల ఎన్నికల ప్రధానాధికారుల సమావేశం హైదరాబాదులో జరుగుతోంది.

సెప్టెంబర్ 1: కర్నూలు విద్యాసంస్థల్లోనుంచి మూడవ స్టాండర్డ్ నుంచి ఇంగ్లీషుభాషా బోధనను ప్రవేశపెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది.

సెప్టెంబర్ 4: పేరేరు నదీజలాల విషయంలో జరిగిన ఒప్పందంపై ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాల ముఖ్యమంత్రులు హైదరాబాదులో సంతకంచేశారు.

సెప్టెంబర్ 5: ఆంధ్రప్రదేశ్ గవర్నరుగా పదవీ విరమణచేస్తున్న సందర్భంగా డాక్టర్ బిరుసేన్ నవాజ్ హైదరాబాదునుంచి న్యూఢిల్లీకి బయలుదేరిన సందర్భంలో అయనకు రాష్ట్రపతి ప్రియమైన వీడ్కోలు ఇవ్వబడింది.

సెప్టెంబరు 7: ఆంధ్రప్రదేశ్ నూతన గవర్నరుగా జనరల్ ఎస్. ఎం. శ్రీ నాగేశ్ పదవీ ప్రమాణ స్వీకారంచేశారు.

సెప్టెంబరు 12: వికలాంగుల కొరకు ఉద్దేశించిన ప్రత్యేక ఉద్యోగ సిద్ధాంత కేంద్రానికి హైదరాబాదులో రాష్ట్ర ఆర్థికశాఖా మంత్రి ప్రారంభోత్సవం చేశారు.

సెప్టెంబరు 13: ఉస్మానియా విశ్వవిద్యాలయానికి రాష్ట్రపతి ప్రదానం చేసిన పట్టాలు పొందగోరేవారు, కేంద్ర కార్యాలయ పరిశోధనలు, పొందుపరిచిన వ్యవహారాలకుమంత్రి శంకుస్థాపన చేశారు.

సెప్టెంబరు 21: సుకజాద అస్సిరాపు కథకయిత్యయత్నాలు హైదరాబాదులో అరంభమయ్యాయి.

సెప్టెంబరు 28: రాష్ట్రపతి పర్యటన, జిల్లాకాలజుంత్రి శ్రీ ఎం. చెన్నారెడ్డి నిర్వహించారు.

సెప్టెంబరు 29: 1962 వ సంవత్సరం ఆంధ్రప్రదేశ్ భూమి శిస్తు (అదనపు శిస్తు) సెస్ రద్దుపరిచి గవర్నరు ఆమోదం తెలిపారు.

అక్టోబరు 4: హైదరాబాదులో జరిగిన జిల్లా కలెక్టర్ల సమావేశాన్ని గవర్నరు ప్రారంభించారు.

అక్టోబరు 6 అన్ని జిల్లా పరిషత్తులు, మండలాధికారి సమితుల కార్య నిర్వాహక వర్గ సభ్యుల పదవీ కాలాన్ని రెండు సంవత్సరాలవరకు పొడిగిస్తూ ఆర్డినెన్సు జారీచేయబడింది.

అక్టోబరు 9 ఆగ్నేయాసియా కాస్మిక్ కిరణాల విషయాల గోష్ఠికి గవర్నరు హైదరాబాదులో ప్రారంభోత్సవం చేశారు.

అక్టోబరు 15 ప్రభుత్వోద్యోగులనిమిత్తం నిర్మించి మర్మీకించిన వినియోగదార్ల సహకార సంఘాలకు సహాయం చేయడానికి ప్రభుత్వం నిర్ణయించింది.

అక్టోబరు 23 మంయా ప్రధాని శ్రీ టుంకూ అబ్దుల్ రహ్మాన్ అధికారిక పర్యటన కై హైదరాబాదుకు విచ్చేశారు.

నవంబరు 2 63 మంది సభ్యులతో రాష్ట్ర ప్రజారక్షణ సంఘాన్ని ప్రభుత్వం నియమించింది.

నవంబరు 8 ప్రజారక్షణ సంఘం ప్రారంభ సమావేశం హైదరాబాదులో జరిగింది.

నవంబరు24భూమిశిస్తు(అదనపుశిస్తు—), సెస్ రద్దుచేస్తూ చట్టం సవరణకు ఉద్దేశించిన బిల్లును శాసన సభ ఆమోదించింది.

డిశంబరు 11 పంచాయతీ సమితులు,జిల్లా పరిషత్తుల చట్టం సవరణ బిల్లు ఆమోదించబడింది.

డిశంబరు 17 తరలను అదుపులో పెట్టడానికిరాష్ట్ర వ్యవసాయశాఖా మంత్రి 6 అంశాలతోక

కటంగాలో సమితి చర్య ముగింపు

బలప్రయోగం తప్పనందుకు సమితి కార్యదర్శి విచారం

విశ్వరాజ్యసమితి, డిసెంబరు 30

కటంగాలో తాము సాగించిన "ఆత్మరక్షణచర్య" ముగిసినట్లు లక్ష్యాలు సాధించినట్లు విశ్వరాజ్యసమితి నేడు ప్రకటించింది.

ఎలిజబెత్‌విల్లికి 20 కిలోమీటర్లు దూరంలో అన్నివైపులాగల ప్రాంతమంతా సమితి అధీనంలో వున్నదని సమితి ప్రతినిధి తెలిపారు కటాంగాలో మళ్ళీ ఇట్టి స్వీయరక్షణకై బలప్రయోగానికి దిగవలసిరావడం విచారకరమని సమితి కార్యదర్శి శ్రీ ఉథాంట్ ఒక సందేశంలో పేర్కొన్నారు. ఇతర ప్రాయత్నాలు విఫలమైనందుననే ఈ చర్య తప్పనిసరి అయిందని. కనీసస్థాయిలోనే చర్య పొగిందామని తెలిపారు

పోంబేగాని అయిన మంత్రులుగాని సమితి నిర్బంధంలో లేరని, వారంతట వారే నగరం వదలి వెళ్లిపోయారని సమితి ప్రతినిధి ఒక ప్రకటనలో స్పష్టంచేశారు తిరిగి పోంబే రాదలచుకుంటే సమితి అభ్యంతరం పెట్టదని సమితి వర్గాలవారన్నారు

కాంగో అధ్యక్షుడు శ్రీ జోసెఫ్ కసవుబు ప్రతినిధి ఒకరు లియోపోల్డ్‌విల్లిలో మాట్లాడుతూ కేంద్రప్రభుత్వ ప్రత్యేక కమిషనరు ఒకరు ఎలిజబెత్‌విల్లి వెళ్లవచ్చునని, అక్కడి ప్రభుత్వకార్యాలయాలను ఆయన పునర్ వ్యవస్థీకరిస్తారని తెలియజేశారు

ఖనిన్యరీలో శ్రీ పోంబే విశేషరులతో మాట్లాడుతూ ప్రతిఘటన చివరిదాకా సాగించేవిషయం తాము కటంగాలోనే వుండదలిచామని వెల్లడించారు ఎక్కడా తాము రాజీ యత్నాలు కోరలేమని స్పష్టంచేశారు ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ ఆర్టీరియా (పరిఘటనపరి తమ ప్రతిఘటనకూడా సాగగలదని వివరించారు. 'యూనియన్ మైనరీ స్థావరాల్ని ఎందుకు ప్రేల్చివేయరాదు మేము?' అని ప్రశ్నించారు. కటంగాపై బలవంతపు పరిష్కారం రుద్దితే, ప్రజలు, తాము కూడా దానికి సిద్ధపడతామని, ఘోరాగ్రవిధానాన్ని అమలుపరిస్తామని చెప్పారు

శ్రీ పోంబే హాలాత్రుగా కాలిఫోర్నియాకి లోడి షయన్ విమానంలోవచ్చారు. రహస్యంగా ప్రధాని శ్రీ వెరెస్కీలో మాట్లాడారు' ప్రస్తుత పరిస్థితుల్లో బాధ్యతంతా సమితిది, అమెరికాది, అని శ్రీ పోంబే వ్యాఖ్యానించారు

కేవు ఉదయమే శ్రీ పోంబే కవుంగాకు తిరిగి వెడతారని లోడిషియా ప్రభుత్వ ప్రతినిధి ఒకరు చెప్పడంతారు. అయన కటంగాకి తిరిగివస్తే ప్రాణానికి భద్రత వుండగలదని సమితి హామీ నిచ్చినట్లు బ్రిటిష్ సిడికాంగశాఖ ప్రకటించింది

సమితిసేనాని జనరల్ గ్రేహెంచంద్ విశేషరులతో మాట్లాడుతూ సమితి సైన్యాలు వశపరచుకున్న స్థావరాలను పరిసర ఆటవీప్రాంతాలకు మళ్లడం గాకాపాడుకుంటూ వీధి కొంతి తీసుకుంటున్నవని తెలియజేశారు. ఈ పోరాటంలో మరణించిన 50 మంది ఆఫ్రికన్ పౌరుల పౌతికదేహాలు రెడ్ క్రాస్‌కు, పోలీసులకు కనుపించాయి. వీరంతా రెండు నైపులమంచి పెచ్చిన తుపాకీ కాల్పులకు అహుతి అయినట్టి వారు

ఎలిజబెత్ విల్లి పరిస్థితి మామూలుకు వస్తున్నది. నీటి సరఫరా కొంతవరకు పునరుద్ధరింపబడింది. రెడురుగా కాల్పులు సాగినా, ప్రజలు ధైర్యంగా బయటికి వస్తున్నారు పాలాంలోకుండానే శిక్షి పట్టణం సమితి బ్రిటిష్ సేనల వశమైనదని.

సమితిలో బ్రిటిష్ ప్రతినిధి శ్రీ పాట్రిక్ కీలీ నేడు సమితి సహాయ కార్యదర్శి శ్రీరాల్ఫ్ బంచ్‌తో పోంబే కాపిబుతి మరణం గురించి చర్చలు జరిపారు. అమెరికా ప్రతినిధి శ్రీ అడ్లాయి స్టీవెన్సన్ కూడా శ్రీ బంచ్‌తో మాట్లాడారు

కామినా పట్టణాన్ని సమితి సైన్యం వశపరచుకున్నది. అంతకుముందు విమానాల్ని యాలపై దెబ్బతీసింది. ఆరు కటంగా విమానాలను నాశనం చేసింది సమితిసేనలు కామినా నుంచి క్రొత్త చర్య కు ఎటో తరలి వెళ్లాయి. ఉరిక్ సైనికులు 17 గురు కటాంగా సైనికులు చిక్కారు. కీలుపివద్ద కటాంగా సైన్యం యుద్ధపరికరాలు, ఆయుధాలను, శకటాలను, వదిలేసి లొంగిపోయింది కొందరు లోడిషియాకు పారిపోయారు.

ఎలిజబెత్‌విల్లిలోని బెల్జియం కాన్సిషియన్ సమితి అధ్యక్షుడు పనికలు నిరాకరించారు. రెడ్ క్రాస్‌కోసం పనిచేసేందుకు వస్తున్నారు.

కటాంగాలో ప్రస్తుత పరిస్థితులపట్ల బ్రిటిష్ వైఖరికి వివరణ తెలిపేందుకు కాంగో ప్రధాని శ్రీ అదౌలా నేడు బ్రిటిష్ రాయబారితో సమావేశం అయ్యారు. తమ ప్రభుత్వానికి తమ నిర్ణయాన్ని అందజేస్తామని రాయబారి చెప్పారు

పాన్ ఆఫ్రికన్ స్వాతంత్ర్యోద్యమం బ్రిటిష్ పంపిన సందేశంలో కటాంగా పర్యటనకు బ్రిటిష్ ఇస్తున్న మద్దతును తిరస్కరించారు కెనడికి పంపిన సందేశంలో అమెరికా వైఖరి మార్చుకు అభినందించారు. ఉథాంట్‌కు పూర్తి సహకారం ప్రకటించారు.

కటాంగా ప్రధాని శ్రీ తోంబే నేడు సమితి సహాయ కార్యదర్శి శ్రీరాల్ఫ్ బంచ్‌తో మాట్లాడుతూ కాపిబుతి మరణం గురించి చర్చలు జరిపారు. అమెరికా ప్రతినిధి శ్రీ అడ్లాయి స్టీవెన్సన్ కూడా శ్రీ బంచ్‌తో మాట్లాడారు

కామినా పట్టణాన్ని సమితి సైన్యం వశపరచుకున్నది. అంతకుముందు విమానాల్ని యాలపై దెబ్బతీసింది. ఆరు కటంగా విమానాలను నాశనం చేసింది సమితిసేనలు కామినా నుంచి క్రొత్త చర్య కు ఎటో తరలి వెళ్లాయి. ఉరిక్ సైనికులు 17 గురు కటాంగా సైనికులు చిక్కారు. కీలుపివద్ద కటాంగా సైన్యం యుద్ధపరికరాలు, ఆయుధాలను, శకటాలను, వదిలేసి లొంగిపోయింది కొందరు లోడిషియాకు పారిపోయారు.

ఎలిజబెత్‌విల్లిలోని బెల్జియం కాన్సిషియన్ సమితి అధ్యక్షుడు పనికలు నిరాకరించారు. రెడ్ క్రాస్‌కోసం పనిచేసేందుకు వస్తున్నారు.

కటాంగాలో ప్రస్తుత పరిస్థితులపట్ల బ్రిటిష్ వైఖరికి వివరణ తెలిపేందుకు కాంగో ప్రధాని శ్రీ అదౌలా నేడు బ్రిటిష్ రాయబారితో సమావేశం అయ్యారు. తమ ప్రభుత్వానికి తమ నిర్ణయాన్ని అందజేస్తామని రాయబారి చెప్పారు

పాన్ ఆఫ్రికన్ స్వాతంత్ర్యోద్యమం బ్రిటిష్ ప్రభుత్వానికి పంపిన సందేశంలో కటాంగా పర్యటనకు బ్రిటిష్ ఇస్తున్న మద్దతును అందించారు కెనడికి పంపిన సందేశంలో అమెరికా వైఖరి మార్చుకు అభినందించారు. ఉథాంట్‌కు పూర్తి సహకారం ప్రకటించారు.

యుజమాన్య శిక్షణ తరగతులు

మంత్రి హితవు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 30 యాజమాన్యము సమర్థముగా వుండాలంటే, కార్యనిర్వాహకులు, బాధ్యతలు, అధికారములబదలాయింపు, క్రమశిక్షణ, అధికార వికేంద్రీకరణ, నిర్దుష్టముగా వుండాలని, కనిపిక్షుగా పనిచేయాలని పరిశ్రమలమంత్రి డా, యం యస్. లక్ష్మీనరసయ్య చెప్పారు.

ఇంజనీర్ల సంస్థలో శ్రీ విల్బర్, శ్రీ జయక్లాండ్‌లు నిర్వహించిన యాజమాన్య శిక్షణ తరగతిలో శిక్షణపొందినవారికి సర్టిఫికేట్లు ఇచ్చే సమారంభము జరిగింది

శ్రీ పి యల్ కుందారి మంత్రిత్వ స్వాగతము చెప్పుతూ ఆంధ్ర ప్రదేశ్ పుట్టాదనమందలి కార్యకలాపాలను వివరించారు.

మంత్రి ఇలా చెప్పారు: "దేశము పారిశ్రామికమవుతున్నకొద్దీ యాజమాన్యసిబ్బందికి ప్రాధాన్యము ఎక్కువఅయింది. పరిశ్రమలో ఇరవైఏళ్లాగాలు అప్రాధాన్యము గాకపోయిన మనుష్యులతో వ్యవహరించే శిక్షణకు అత్యధికమగా ఎంచబడుతోంది. కార్మికసంఘాలబలం పెరుగుతోంది కార్మికులు, యజమానులమధ్య సమరస సంబంధాలను నిలబెట్టవలసిన అవసరం ఎంతైనావుంది."

శ్రీ విల్బర్ జె. ఎక్లండ్ 150 సంవత్సరాల క్రితముకంటే నేడు ప్రపంచము చాలా ముందుకుపోతున్నదనీ, కాలమనుగుణముగా ప్రజలజీవనప్రమాణములపెరిగాలుమారాలనిఅన్నారు

శ్రీ వి. రామమూర్తి వందన సమర్పణ చేశారు.

లడక్‌లో మన సేన నిగ్రహం

సైనికపరిశీలకుని ప్రశంస

న్యూఢిల్లీ, డిసెంబరు 30: లడక్ సరిహద్దు స్థావరాలందంతటా భారతజవాన్లమధ్య కొంగ్రొత్త ఆశాభావం గోచరిస్తున్నదని ఇటీవల లడక్ ఆగ్రస్థానాలను విస్తృతంగా పర్యటించివచ్చిన ఒక భారత సైనిక పరిశీలకుడు వ్రాస్తున్నారు

ఈజవాన్లు, చైనీయులచేతుల్లో తమకు కలిగిన తొలి పరాజయాలవల్ల నిస్సహాయులైన సైనికులకున్న నిర్గుణాన్ని చూపించారు అవరోధాలుల్లో చేయగలిగినదంతా చేశామని వారికి తెలుసును. చైనా సవాలును స్వీకరించటానికి వారిప్పుడు ఇదివరలోకన్నా కృతనిశ్చయులయ్యారు. ఎక్కువ శక్తివంతమైన ఆయుధాలు తమచేతికి వస్తున్నాయనేవిషయం వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంచింది. ఇప్పుడు వారు గతంలోని పరాజయాలను గురించి ఆలోచించటం లేదు. తమ శక్తిసామర్థ్యాలను నమ్మినవారుగా వారు అవకాశంకోసం ఎదురు చూస్తున్నారు.

దేశమంతా జవాన్లకు అండగా నిలబడటంతో చైనాతో జరిగే పోరాటంలో తాము ఒంటరిగాళ్ళం, నిస్సహాయులమనే భావం వారిలో తొలగిపోయింది.

లడక్ యుద్ధరంగం నేడు భారీగా నిండివుంది కాని ఎవరూ విశ్రాంతి తీసుకోవటం లేదు. ప్రతి ఒక్కరు అప్రమత్తతతో కాపాడుతున్నారు' ఎటువంటి పరిస్థితి వచ్చినా ఎదుర్కొనటానికి సిద్ధంగా ఉన్నారు మనుల్ విమాన క్షేత్రానికి ఆవలలోతున్న కొండలో నిర్మిస్తున్న తాండవిస్తున్నది. కొండిరోజుల ముందు కన్పించిన హడావుడి అప్పుడు ఆ విమాన క్షేత్రంలో మరొకటైనా కానరావటం లేదు

ఈ ప్రాంతంలో పగలు, రాత్రు కిష్టి కిలోమీటర్ల 'జీరో' డిగ్రీకి (సీదు మంచు గడ్డగా మారేస్థితి) అత్యల్పంగా ఉన్నది. అయినా జవాన్లు తమ స్థానాలను సరళం చేయక యుద్ధానికి తమ విద్యుక్త ధర్మాలను నెరవేరుస్తున్నారు. దళాధిపతి, లెఫ్టినెంట్ జనరల్ పి.కె.సింగ్ వారి క్రింది కమాండర్లు, అగ్రస్థావరాలను సందర్శిస్తూ ఉన్నారు. జవాన్ల నైతికధైర్యం పెంపొందటానికి ఇది పాయపడింది.

లాల్‌బహదూర్

కన్యాకుమారి, డిసెంబరు 31: దేశీయాంధ్ర మంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి నేటి ఉదయం ఢిల్లీకి తిరుగు ప్రయాణంలో ఇనపట్ నుండి కారుమీద మధురకు బయల్దేరారు మధురనుండి కారు విమానంపై మద్రాసు వెళ్లారు.

"పోరు ఆగినంతమాత్రాన యుద్ధం ముగిసినట్లుకాదు"

ప్రమత్తతకు లోనుకారాదని ప్రజకు రక్షణమంత్రి హెచ్చరిక

న్యూఢిల్లి, డిసెంబరు 30: చైనాతో శాంతుల పోరాటం జరగటం లేదుకదా అనభావంతో ప్రజలు ఉదాసీనతకు లోనుకారాదని రక్షణమంత్రి వై. బి చవాన్ నేడు హెచ్చరించారు.

దేశరక్షణలను పెంపొందించుకునేందుకు బహుకాలం కష్టించి పనిచేయవలసి వున్నదనీ, యుద్ధవిరమణ ఉన్నా కేకపోయినా ప్రజలు తమ ప్రయత్నాలను విరమించరాదని ఆయన అన్నారు.

ఒక బహిరంగ సభలో ఉపన్యసిస్తూ శ్రీ చవన్ ఇంకా ఇట్లా అన్నారు మనదేశంలో ప్రతిఅంగుళం మేర నుండి చైనావాళ్లను గెంటివేయటానికి మనం కంకణం కట్టుకొని వున్నాము ఆ ప్రతిజ్ఞ నెరవేర్చుకోనేవరకూ మనం విశ్రమించరాదు. ఎంతోకాలం పట్టవచ్చు. ఎన్నో త్యాగాలు చేయవలసిరావచ్చు. ఏమైనాసరే చైనా దురాక్రమణను తొలగించుకోగలమనే దృఢవిశ్వాసం. దేశసైన్యమతను గౌరవాన్ని కాపాడుకొనేందుకు ప్రజల శక్తిసామర్థ్యాలతో దాకు సంపూర్ణ విశ్వాసం వుంది.

వెళ్లిపోకపోతే గెంటివేస్తాం

భారత భూభాగంనుంచి చైనా తనంతట తాను తరలిపోకపోతే భారతదేశం అందుకు బలప్రయోగం చేయవలసివస్తుందని కేంద్ర రవాణామంత్రి జగ్జీవన్‌రాం ఇవ్వాళ పాట్నాలో ఒకచోట ఉపన్యసిస్తూ అన్నారు తనంతటతాను తరలిపోనటం చైనాకే మంచిది ఎందుచేతనంటే ఆవిధంగా అది ఆసియాసూత్రవిందాన్ని వినాశనంనుంచి కాపాడుకోగలదు. చైనా చిక్కుకుంగా అమలుజరిపిన యుద్ధవిరమణ మనకు తోడ్పడ్డ క్రమక్రమంగా పెడ చేయరాదు. యుద్ధం ఇంకా ఆయిపోలేదు కొన్ని ఏండ్లపాటు జరగవచ్చు అందుచేత మనం మన ఆర్థికవ్యవస్థను పటిష్ఠపరచేందుకు ఉత్పత్తిని అన్నిరంగాలలో మా అధికం చేయాలి. రక్షణ కార్యకలాపాలకు ప్రజలు కాయకష్టాలా తోడ్పడాలి. మనసేనలను పెంపొందించి, బలిష్ఠం చేసుకొనేందుకూ, ఆయుధాలు నిర్మించుకొనేందుకూ, అవసరమైన ఆధునిక ఆయుధాలను అన్యదేశాలనుంచి తెప్పించుకునేందుకూ ప్రభుత్వం నిశ్చయించింది. మనసేనలు చైనా జరిపిన దురాక్రమణను తొలగించేందుకు లగిన బలం దేశాభద్రుకొనడమే మన ధ్యేయం పరుషధోరణి ఒక్కఅంగుళం కూడా మన నుండి ఎక్కరాదు. మనభూమిని మనం స్వాధీనం చేసుకొనవలసితాము అని ఆయన అన్నారు.

అవాంతరపరిస్థితి స్వీకరించేందుకు విరోధించుకొనేవారు దేశద్రోహులని శ్రీ జగ్జీవన్‌రాం విమర్శించారు. టిబెట్టుకు మనం విమోచనం కలిగించాలని, దలైలామా మన ఈ దేశంలో ప్రవాసప్రభుత్వం నిర్వరవనివ్వాలని కొందరు అంటున్నారనీ, అదంతా కుట్రతో ఆసవసర ప్రసంగమనీ ఆయన అన్నారు'

శ్రీ జగ్జీవన్‌రాం మరొకచోట మాట్లాడుతూ ఏ కూటమిలోనూ చేరరాదన్న మన విధానాన్ని గట్టిగా సమర్థించారు ఈ అవసరమయంలో కూడా అది చాలా మంచిదని రుజువైనదన్నారు. దానిని అర్థంచేసుకోలేకపోయినవారే, దానిని విడదాలని అంటున్నారన్నారు'

జనసంఘం మద్దతు

చైనా దురాక్రమణను తొలగించేందుకు జరుగుతున్న సకల ప్రయత్నాలలో మా ప్రభుత్వానికి తమ మద్దతు వుంటుందని అఖిలభారత జనసంఘం నేడు వార్షికసమావేశంలో తీర్మానించింది

పార్లమెంటులో జనసంఘ బృందం నాయకుడు అటల్‌బిహారీవాజ్‌పేయి చైనా దండయాత్రను ఎదుర్కొనటంలో మనసైనిక జనన్నద్ధత గురించి జరిపిన వివారణనుపార్లమెంటు సభ్యులలో కూడిన సంఘానికి అప్పగించాలని కోరారు

రక్షణ కార్యాలయాలకే ఢిల్లీలో అవకాశం

కేంద్రశాఖల తరలింపుపై శ్రీ ఖన్నా వివరణ

బొంబాయి, డిసెంబరు 29 ఢిల్లీనుంచి కేంద్రప్రభుత్వ కార్యాలయాలను తరలించటం లోని అంతర్యాన్ని భారత గృహనిర్మాణము నవ్వుయిశాఖ మంత్రి శ్రీ మెహర్‌చంద్ ఖన్నా నేడిక్కడ వివరిస్తూ విశాఖపట్టణం యుద్ధానికి రక్షణ వస్తుసామగ్రి ఉత్పత్తికి ప్రత్యక్షంగా సంబంధించిన మంత్రిత్వశాఖలను మాత్రమే అక్కడ ఉంచటానికి యోచిస్తున్నామన్నారు. మిగతాశాఖలు ఢిల్లీనుంచి మెడ్రాస్, హైదరాబాద్, నాగపూర్, మద్రాసులకు తరలించటానికి ప్రయత్నం జరుగుతుందన్నారు

ఢిల్లీనుంచి కదలిపోవటానికి యీ శాఖలు మూకుమ్మడిగా వ్యక్తంచేసే ప్రతిఘటన యిప్పుడు తగ్గిపోయినందుకు కేంద్రమంత్రి కృతజ్ఞత తెలియజేశారు.

హైదరాబాద్‌లో యీ శాఖలకు తగువసతి దొరకటం అంత సులభం కాకపోయినప్పటికీ కొంతవసతి అయినా అడుగుతామన్నారు.

ప్రతి పాఠశాలకు కార్యానా మండాలి

సైన్సు ఉపాధ్యాయుల సమావేశం సూచన

హైదరాబాద్, డిసెంబర్ 30 ప్రతి విద్యార్థికి కాయకష్టముచేసే అవకాశము కల్పించే నిమిత్తము రాష్ట్రవ్యాప్తంగా ప్రతి పాఠశాలలో కార్యానా ఏర్పాటుచేయాలని నేడు ఇక్కడ అఖిలభారత సైన్సు టీచర్ల మహాసభ సూచించింది

తృతీయ ప్రణాళికలో నిర్బంధ ప్రాథమిక విద్య తరువాత, సైన్సు విద్యకు ప్రధాన స్థానము ఇవ్వబడినప్పటికీ సైన్సు విద్యా కార్యక్రమం అమలుపర్చటంలో జరగడములేదని ఈ సందర్భములో చేసిన తీర్మానములో మహాసభ పేర్కొన్నది.

తీర్మానములో ఇంకా ఇట్లా చెప్పారు: "అనేక లోపాలు, ముఖ్యముగా శిక్షణపొందిన సైన్సు టీచర్ల లోటు ఎక్కువగా వుంది. సైన్సు బోధన తరగతులలో ఎక్కువ స్థానాలు కేటాయించడానికి వెంటనే చర్యలు తీసుకోవాలి. దీర్ఘకాలం తలపులు వచ్చినప్పుడు అన్ని రాష్ట్రాలలో సైన్సు టీచర్లకు పునశ్చరణ తరగతులను నిర్వహించాలి. ప్రతి ఉపాధ్యాయునికి కనీసము అయిదేళ్ల కొకపారి పునశ్చరణ తరగతులకు లేదా వేసవి తరగతులకు హాజరయ్యే అవకాశము వుండాలి."

సైన్సుక్లబ్ కార్యకలాపాలను విస్తృతము చేయాలని కూడా తీర్మానములో పేర్కొన్నారు.

సైన్సు టీచర్లు వివిధ పట్టణాల్లోని ఫ్యాక్టరీలు, కాగ్రత్త విజ్ఞానగల సంస్థలు, నారు మళ్లు వగైరాలగూర్చిన వివరాలు సేకరించాలని మహాసభ సూచించారు.

ఖాళీ తెలియజేశారు.

హైదరాబాదులో యీ శాఖలకు తగువసతి దొరకటం అంత సులభం కాకపోయినప్పటికీ కొంతవసతి అయినా అడుగుతామన్నారు.

ఖాళీ 100 కోట్ల డాలర్ల సహాయం

కొత్తదృష్టితో భారత్ సైనిక, ఆర్థిక అవసరాల పరిశీలనకు అమెరికా యత్నం

వాషింగ్టన్, డిసెంబరు 30: భారత్‌కు అవసరమైన దీర్ఘకాలిక ఆర్థిక, సైనిక సహాయంగురించి వచ్చే ఫిబ్రవరిలో అమెరికా ప్రభుత్వం కొత్త దృక్పథంతో పరిశీలించాలదని, అప్పటికి భారత్ రాయబారి శ్రీ బి కె నెహ్రూతో న్యూఢిల్లీలో సంప్రతింపులు, చర్చలు ముగించుకొని వాషింగ్టన్‌కు తిరిగి రాగలరని అమ్మన్నారని పి టి ఐ. ప్రత్యేక విలేకరి వ్రాస్తున్నారు.

భారత్‌కు తక్షణమే అవసరమైన సహాయం గురించి అమెరికా అధ్యక్షుడు శ్రీ కెనెడీ, బ్రిటన్ ప్రధాని శ్రీ హెరాల్డ్ మాక్మిలన్ ఇటీవల నస్సావ్ సమావేశంలో కొన్ని నిర్ణయాలుచేసి వున్నారు. దాని అమలుకు 16 కోట్ల డాలర్లు అవసరం కాగలదని అంచనావేశారు అందులో సగం అమెరికా, తతిమ్మాకి బ్రిటన్, కెనడా, ఆస్ట్రేలియాలు తలకొన్నవి.

భారత్‌కు దీర్ఘకాలిక అవసరాల క్రింద 1963-64 లో దాదాపు 100 కోట్ల డాలర్ల మేరకు సహాయం అవసరం కాగలదని అంచనా వేస్తున్నారు.

ప్రస్తుతం భారత్‌కు విదేశాలనుంచి ఏడాదికి 100 కోట్ల డాలర్ల సహాయం అందిస్తున్నది

మరో 204 మంది భారత ఖైదీల జాబితా

చైనా రెడ్‌క్రాస్‌చే జారీ

పెకింగ్, డిసెంబర్ 31: చైనా రెడ్ క్రాస్ సంఘం, 204 గురు భారత యుద్ధ ఖైదీల పేర్లుగల జాబితాను ఒకదానిని భారత రెడ్ క్రాస్ సంఘానికి పంపించింది. వీరిలో అధికారులు, సామాన్య సైనికులుగూడా వున్నారు.

ఈ వెలాలంలోనే భారతరెడ్ క్రాస్‌కు పంపబడిన 927 గురు భారతఖైదీల జాబితాకు యిది అనుబంధమని భావించబడుతున్నది.

రక్షణనిధికి ఫిలిం పరిశ్రమచే మరో50వేల

మద్రాసు, డిసెం 31: భారతఫిలిం సెడరేషన్ అధ్యక్షుడు శ్రీ బి. నాగిరెడ్డి నిన్న రాత్రి విజయగార్డెన్సులో జరిగిన ఒక పుట్టిన పనులో రక్షణనిధికి మరో రు 50 వేలు విరాళము ప్రకటించారు. ఈ మొత్తమును శ్రీ కొణిగళోశన్, వారి బృందము 'రిన్‌కూడు' అనే నాటకమును ప్రదర్శించి సేకరించారు.

వారణాసిలో రామతారకి ఆంధ్రాశ్రమం

మాఘమాసం నుండి యాత్రికులకు వసతి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 27 కాశీలో భక్తులు ఇష్టస్థ విరాళాలతో గంగ ఒడ్డున మానస సరోవర తీర్థము దగ్గర ఆంధ్ర నుంచి వచ్చే యాత్రికులకు, యతీశ్వరులకు ఆశ్రయము కల్పించడానికి శ్రీరామభద్రేంద్ర సరస్వతీ స్వామివారు కట్టిస్తున్న రామతారక ఆంధ్రాశ్రమంలో పది గదులు, ఒక అంతర్ గృహము పూర్తి అయినవని వాటిని ఈ మాఘమాసమునుంచి యాత్రికులకు వసతికి ఇస్తారని స్వాములవారు తెలుపుతున్నారు. ఈ మేనికి మరో పది గదులు పూర్తి చేయాలని యత్నము జరుగుతోందని, మరో పది వాటాలు మరో ఆరు మాసాల్లో పూర్తి గలవని శ్రీ రామభద్రేంద్ర స్వాములవారు తెలుపుతున్నారు. ఈ నిర్మాణ ప్రగతినిగూర్చి స్వాములవారు భారత డాక్టర్ బూర్గుల రామకృష్ణరావు ప్రభృతులతో సమాలోచనలు జరిపారు. పది గదులతో గృహప్రవేశము ఈ మాసములో జరుగుతుందనీ స్వాములవారు ప్రకటిస్తున్నారు. ఇంతవరకు ఈ ఆశ్రమము కోసము ఒక లక్ష రూపాయలు వ్యయము అయిందని మరో రెండు లక్షలు వ్యయము చేయవలసి ఉన్నదని భక్తులు ఉదారముగా విరాళాలు ఇవ్వాలని స్వాములవారు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఆహోబిలంఆలయంఉద్ధరణ

అహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ ఉద్ధరణ ప్రాథమిక కార్యకలాపాలను గూర్చి సమాలోచనలు చేయడానికి ఆంధ్ర ప్రదేశ్ దేవాదాయశాఖ కమిషనర్ శ్రీ కె.వి. లక్ష్మయ్య శనివారం 22 నవిమ్యూటీ కమిషనర్ శ్రీ కె. రామకృష్ణప్పతో కలసి దిగువ అహోబిలం వెళ్లి దేవాలయాన్ని చూసి వచ్చారు. ప్రభుత్వమువారు చేపట్టబోయే అహోబిలం దేవాలయం ఉద్ధరణ సంబంధ త్వరలోనే సమావేశము జరగవలసి విరాళాలు ఇవ్వడానికి భక్తులు ఉత్సాహము చూపుతున్నారని, శ్రీశైలం, భద్రాచలం దేవాలయాల ఉద్ధరణలు పనే అహోబిలం దేవాలయ ఉద్ధరణకు భక్తులు తోడ్పడగలరని ఆశిస్తున్నామని దేవాదాయ శాఖ కమిషనర్ చెప్పారు.

బీ. డీ. ఓ. లకు సిమెంటు పర్మిట్లు ఇచ్చే అధికారం

ప్రభుత్వానికి కడపజిల్లా పరిషత్తు సూచన

కడప, డిసెంబర్ 28: సిమెంటు 99 శాతంలోపువున్నకు నష్ట యి చేయడానికి అవసరమైన పర్మిట్లు ఇచ్చే అధికారాన్ని బ్లాక్ డెవలప్‌మెంటు అధికారులకు ఇవ్వాలని కడపజిల్లా పరిషత్తువారు రాష్ట్ర ప్రభుత్వానికి సూచిస్తూ తీర్మానించారు. ఇలాంటి పర్మిట్లు ఇచ్చే అధికారం ప్రస్తుతం తాసిల్దార్లకు మాత్రమే వుంది.

వాడకందార్లు, సహకారసంఘాల కొనుగోళ్లు ప్రభుత్వోద్యోగులకు పనిచే జిల్లా పరిషత్తులు, పంచాయతీసమితుల ఉద్యోగులకు కూడా సమకూర్చాలని మరొక తీర్మానంద్వారా కోరారు.

ఉపాధ్యక్షులు శ్రీ సి. రమణారెడ్డి అధ్యక్షతన పరిషత్తు కార్యాలయంలో జిల్లా పరిషత్తు సర్వసభ్య సమావేశం జరిగింది.

పులివెందుల తాలూకాలోని వల్లంపురిడ్డి పల్లి, మురారి దిన్నెల, లింగాల, ఇప్పట్ల, రంగాపురం గ్రామాలకు విద్యుచ్ఛక్తి సప్లయి చేయాలనికూడా ఈ సభవారు కోరారు పెండ్లిమర్రి సమితి అధ్యక్షులు శ్రీ కె. రామసుబ్బారెడ్డి మానవమీద జిల్లా పరిషత్తు, పంచాయతీ సమితుల వినియోగానికిగాను ఒకటే పురి కార్డరును కొనాలని కూడా తీర్మానించారు.

జిల్లా మొత్తంమీద ఉత్తమ గ్రామాన్ని, ఉత్తమ గ్రామసేవకుణ్ణి నిర్ణయించడానికి (రుయుతులు పి. ఎర్రమురెడ్డి, పి రమణారెడ్డిగార్లను ఒక సంఘంగా నియమించారు.

స్థానికాభివృద్ధి కార్యక్రమాలను మరుకుగా అమలు జరపడాన్ని గురించి, ఇందుకు పుంటున్న అవరోధాలను తొలగించడాన్ని గురించి సభవారు సమగ్రంగా చర్చించి, పంచాయతీల్ల వాటాధనం అవి ఇవ్వలేనప్పుడు, ఈరకమైన మనులను వాని ప్రారంభింపజేసినవారికే అప్పగించపెట్టాలనే విధియానికి వచ్చారు.

పెన్నార్ పరిసరాలనుంచి పంపుల ద్వారా హెడ్‌వాటర్ రంగాయపురం, కానివాపల్లి, చిన్నశెట్టిపల్లి, పాతిపాడు గ్రామాలకు నీటిసౌకర్యాలు చేయించాలని శ్రీ డి వారాయణరెడ్డి పరిషత్తును కోరారు. ఇక్కడ పాపులమంచి కుంటి నీటిపన్నయితే అవకాశం లేనందున ఈ పథకానికి ప్రాధాన్య మివ్వాలని విజ్ఞప్తిచేశారు. ఈ ఈ పరకాన్ని పరిషత్తువారు మంజూరుచేస్తూ దీని దర్యాప్తుకు కాగల ఖర్చులను ఆయా గ్రామాల సమితులు చెల్లించాలని కోరారు కిర్లంపేటలు మాత్ర జిల్లా బోర్డు అధ్యక్షులు శ్రీ డి శామసుబ్బారెడ్డి చిత్రపటాన్ని పరిషత్తు హాలులో ఆవిష్కరించడానికి అనుమతిందారు (శ్రీ బి ఎస్ రెడ్డి (సుదాసు)గారు ఈ చిత్రపటావిష్కరణకు అనుమతి ఇవ్వాలని జిల్లాపరిషత్తును కోరారు చెయిర్మన్ శ్రీ పి బసిరెడ్డి

అధ్యక్షతను జరిగిన జిల్లాపరిషత్తు సమావేశంలో కమ్యూనిస్టుచైనా దుశ్చర్యను ఖండిస్తూ, కమ్యూనిస్టు మూకలను తరిమివేయడంలో ప్రభుత్వం చేస్తున్న కృషికి పూర్తి సహకార మివ్వాలని ప్రజలకు విజ్ఞప్తిచేస్తూ తీర్మానం జరిగింది భారత జవానుల ధైర్యాన్ని తాగాన్నిప్రశంసించారు. శ్రీపి రమణారెడ్డి, పి బాలిరెడ్డి ప్రభృతులు ఈ తీర్మానంపై ప్రసంగించారు అధ్యక్షులు ప్రతిపాదించిన ఈ తీర్మానాన్ని సభ్యులు నిశ్శబ్దంగా ఆమోదించారు

చిత్రావతి, ఇతర పట్టణాలు తెలియకోలేదని అన్నారు సమితి ఆదేశం ప్రకారం పథకాలు అమలుజరిపామని చెప్పారు. తీరాయి పైనిలువు ముఖ్యమని సమితి సైన్యంతో ఏకస్థ పంచాయతీలు కమిటీలు తెలిపారు. ఎలిజబెత్ విల్లిలో ఇప్పటికే 300 మంది పోలీసులను పనిస్తున్నామని కటంగాలోని సమితి పౌర సహకారాల ప్రతినిధి శ్రీ ఎలియాకుమ్ తెప్పించారు.

పాకీ పనివారికి భూదీయ గానిపాలాలు

విజయవాడ కౌన్సిల్ తీర్మానం. సమితి వాకౌట్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, డిసెంబరు 29: పాకీ పనివారి భూదీ యూనిపాలాలు కొనివ్వాలన్న తీర్మానానికి నిరసనగా నిన్న పురపాలక సంఘ సమావేశం నుంచి పట్టణ అభివృద్ధి సమితి సభ్యులు 12 మంది నిష్క్రమించారు

మొత్తం 36 మంది సభ్యులలోను 28 మంది సమావేశానికి వచ్చారు. శ్రీ దేవనాయి సుబ్బరాయుడు అధ్యక్షత వహించారు

950 మంది పాకీ పనివారికి భూదీ యూనిపాలాలు, పిల్లలకి మిల్లు, భాకీ (పురుషులకు) చేనేత బట్టలు ((స్త్రీలకు) కొనాలని, లోళ్ల పర్మిట్లకు మంజరీనుంచి జత చెప్పులు కొనుగోలు చేయాలని, ఇందుకుగాను రు. 50 వేలు మంజూరు చేయాలని, ఆఫీస్ బోర్డులో పేర్కొన్నారు.

స్త్రీ పురుషు లిరువురికీ భూదీ యూనిపాలాలు సప్లయి చేయాలని, స్త్రీలకు పీటిని విధిగా ధరించాల్సిందిగా ఆదేశ మివ్వాలని కోరుతూ శ్రీమతి మనోహరం (కాం(ఒక సవరణ ప్రతిపాదించారు. కాంగ్రెసు సభ్యులు శ్రీయుతులు వందిరాజా శివరామకృష్ణయ్య కొత్తపల్లి వెంకటేశ్వర్లు, డి రామారావు, బి అప్పల

ప్రీమియం బహుమతి బాండ్ల అమ్మకం

జనవరి 1 న ప్రారంభం: ఆదాయపు పన్ను లేదు

న్యూఢిల్లీ, డిసెంబర్ 29. ప్రీమియం వ్రయిజాబాండ్లు జనవరి 1 నుంచి అమ్మకానికి విడుదలవుతాయి. ఈ బాండ్లు పెట్టుబడిపై రాబడిని ఇస్తాయి. పైగా బహుమతులు అంటాయి. రు 5, రు 100, విలువలో ఇవి అమ్ముతారు. అమ్మినరోజునుంచి ఐదేళ్లు పూర్తి అగానే తిరిగి చెల్లిస్తారు. బాండుపై 10 శాతం ప్రీమియం వుంటుంది వీటిని కొన్నవారు 1964 లో జరిగే రెండు "డ్రా" లలో పాల్గొనవచ్చు. వ్రయిజ మొత్తం, ప్రీమియం, రెంటిపై ఆదాయపు పన్నులేదు.

ఉద్యోగులు- ఉద్యోగాలు

హైదరాబాద్, డిసెంబరు 27 : శ్రీ వి. శ్రీరాములు, శ్రీమతి బి. కమలమ్మ, పి. నుశీలమ్మ, శ్రీమతి డి. సుబ్బరత్నమ్మ, శ్రీమతి ఆర్. దమయంతిదేవిలను నెల్లూరుజిల్లాలో ద్వితీయ శ్రేణి మాజిస్ట్రేట్లుగా నియమించారు.

శ్రీ డి. వెంకటేశ్వర్లురావు, శ్రీ పి. వీరయ్య వాదరిని గుంటూరుజిల్లాలో ప్రథమశ్రేణి మాజిస్ట్రేటులుగను, శ్రీ అకురాతి పున్నయ్య శ్రీ మారిపెట్ల బ్రహ్మయ్యగార్లను తృతీయ, చిత్తూరుజిల్లాలో శ్రీ కె. ఎన్. రుద్ర శ్రేణి మాజిస్ట్రేట్లుగను నియమించారు. మూర్తి, శ్రీ ఎన్. వెంకటరమణలను ద్వితీయ శ్రేణి మాజిస్ట్రేట్లుగా నియమించారు.

2 మణుగులంటే 75 కిలోగ్రాములే

ధాన్యం వర్తకులకు హెచ్చరిక

హైదరాబాద్, డిసెంబరు 28 : రాష్ట్రములో కొన్ని ప్రాంతాలలో రైసుమిల్లర్లు పూర్వపు రెండు మణుగులు అంటే 76 కిలోగ్రాములు చొప్పున వేసుకుంటున్నట్లు తెలిసి రెండు మణుగులు అంటే 75 కిలోగ్రాములకు సమానమని స్పష్టముచేస్తూ ప్రభుత్వము ఒక ప్రకటన చేసింది.

అంతేగాక ఇష్టము ఉండి ఇస్తే తప్ప ధర్మ కర్తు క్రింద బస్తాకు 3 పయా పైసలు చొప్పున వసూలు చేయడానికి వీలులేదని కూడా తెలియజేశారు.

శ్రీశైలంప్రాజెక్టుప్రాంత అభివృద్ధి

మంత్రి గురుమూర్తి ఆశాభావం

హైదరాబాద్, డిసెంబరు 29 : "శ్రీశైలంప్రాజెక్టు రావడంతో శ్రీశైలం పర్వతదృశ్యమే మారిపోతుంది ఇప్పటికే అప్పుడే నగరదృశ్యాలు గోచరిస్తున్నాయి. కేంద్రము త్వరలో దీనికి మంజూరుఇస్తుందని ఆశిస్తున్నాను" అని రాష్ట్ర కార్మిక, రవాణాశాఖ మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి ఇవాళ శ్రీశైలమునుంచి తిరిగివచ్చాక చెప్పారు.

శ్రీశైలం ప్రాజెక్టు దగ్గర పంతొమ్మిదవ మైలు తో హైదరాబాద్ నుంచి శ్రీశైలం 150 మైళ్లే అవుతుందని, రాష్ట్రము వలుమూలలనుంచి యాత్రికులు వెళ్లి శ్రీశైలాన్ని, భ్రమరాంబను దర్శించ వీలు కలుగుతుందని, తెలంగాణ ప్రజలు పర్వతము, పర్వతము అని భక్తి ప్రపత్తులతో శ్రీశైలానికి అత్యధిక సంఖ్యాకులుగా వెడతారని అన్నారు.

కర్నూలు జిల్లాలో జన్మించిన జాతీయంచేసే సందర్భములో ఉన్నత యుజమానుల, కార్మికులుగూడా తమకు సంబంధించిన కష్టములు చెప్పుకున్నారని, రక్షణ నిధికి ప్రజలు సర్వత్రా హెచ్చువుల్చాపాన్ని చూపిస్తున్నారని అన్నారు.

రక్షణనిధి కేంద్రఖాతాకు రు 25 కోట్లు

న్యూఢిల్లీ, డిసెంబరు 29 : నేటివరకు జాతీయ రక్షణనిధి కేంద్రఖాతాకు జమకట్టబడిన మొత్తం రు. 25 కోట్ల 70 లక్షలు. ఇందులో బ్రిటన్‌నుంచి వచ్చిన రు 22 లక్షల 81 వేలు, ఇతర దేశాలనుంచి వచ్చిన రు 19 లక్షల 50 వేలు చేరివున్నవి. ఇవిగాక బంగారం, ఆభరణాలు, 77285 తులాలు అందినవి.

బాగ్దాద్, డిసెంబరు 29 : దక్షిణ ఇరాక్‌లోని షాట్టియావద్ద విన్న ఒక బస్సు బోల్తా పడగా 9 మంది ఉపాధ్యాయులు, 28 మంది విద్యార్థినులు, మరొకరు మరణించారు. 38 మంది గాయపడ్డారు.

గ్రామస్థాయిలో స్వచ్ఛంద దళాలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 29. గ్రామీణ స్వచ్ఛంద రక్షకదళం దేశమంతటా విస్తరించాలని 27 అ. భా. స్వచ్ఛందసంస్థలు నేడు తీర్మానించాయి. కేంద్ర సమాజసేవాశాఖ కార్యమంత్రి శ్రీ యస్. కె. డే ప్రారంభం చేస్తూ గ్రామస్థాయిలో మానవశక్తి సంపదల సమతిలతంచేయడం ఆవశ్యకమని సూచించారు. సంఘాయితీలకు స్వచ్ఛంద సంస్థల సహకారం లభించాలన్నారు.

శ్రీమతి ఇందిరాగాంధి మాట్లాడుతూ కేంద్ర పౌరసంబంధి వివిధ కార్యక్రమాల సమన్వయంవల్ల శ్రద్ధ వహిస్తుందని చెప్పారు. వివిధసంస్థలు రూపొందించే కార్యక్రమాలకు తగుసహాయం అందజేయగలమన్నారు.

సరుకుల-ఫ్యాక్టరీల భీమా పథకాలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 29 : అత్యవసర స్థితిలో సమాదాలకు సంబంధించిన సరుకుల, ఫ్యాక్టరీల భీమాపథకాలు రెండింటిని ప్రభుత్వం రూపొందించింది. పార్లమెంటు ఈసెషన్ ప్రారంభంలో ఆమోదించివున్న రెండుచట్టాలకు అనుగుణంగానే వీటిని రూపొందించడం జరిగింది. ఇవి జనవరి 1 నుంచి అమలులోకి వస్తాయి.

దేశంలోని జిల్లాల్లో తిరిగే వాహనాలకు రు. 2500 విలువగలవి—ఫ్యాక్టరీల భీమా పథకం వర్తింపజేస్తూ ప్రకటనలు జరిగివున్నవి. గనులు, చమురుకేంద్రాలు, గ్యాస్, విద్యుచ్ఛక్తి సరఫరా సంస్థలకు, తేయాకు తోటలకుకూడా వర్తింపజేస్తారు.



పండుగ రోజులు

జనవరి	1	మంగళ	ఆంగ్ల సంవత్సరాది
	6	ఆది	వైకుంఠ ఏకాదశి
	13	ఆది	భోగిపండుగ
	14	సోమ	సంక్రాంతి
	26	శని	రిపబ్లిక్ దినం
ఫిబ్రవరి	22	శుక్ర	మహాశివరాత్రి
మార్చి	26	మంగళ	తెలుగు సంవత్సరాది
ఏప్రిల్	2	మంగళ	శ్రీరామనవమి
	14	ఆది	తమిళ సంవత్సరాది
ఆగస్టు	5	సోమ	శ్రావణపౌర్ణమి

ఆంధ్రపత్రిక ★ 1963 ★

పండుగ రోజులు

ఆగస్టు	12	సోమ	గోకులాష్టమి
	15	గురు	స్వాతంత్ర్య దినం
	23	శుక్ర	వినాయకచవితి
సెప్టెంబరు	17	మంగళ	మహాలయఅమావాస్య
	26	గురు	ఆయుధపూజ
అక్టోబరు	2	బుధ	గాంధీ జయంతి
నవంబరు	1	శుక్ర	ఆంధ్రప్రదేశ్ అవతరణ
	15	శుక్ర	దీపావళి
డిసెంబరు	26	గురు	వైకుంఠ ఏకాదశి

జనవరి

ఆది	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని
★	★	1	2	3	4	5
6	7	8	9	10	11	12
13	14	15	16	17	18	19
20	21	22	23	24	25	26
27	28	29	30	31	★	★

ఫిబ్రవరి

ఆది	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని
★	★	★	★	★	1	2
3	4	5	6	7	8	9
10	11	12	13	14	15	16
17	18	19	20	21	22	23
24	25	26	27	28	★	★

మార్చి

ఆది	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని
31	★	★	★	★	1	2
3	4	5	6	7	8	9
10	11	12	13	14	15	16
17	18	19	20	21	22	23
24	25	26	27	28	29	30

ఏప్రిల్

ఆది	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని
★	1	2	3	4	5	6
7	8	9	10	11	12	13
14	15	16	17	18	19	20
21	22	23	24	25	26	27
28	29	30	★	★	★	★

మే

ఆది	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని
★	★	★	1	2	3	4
5	6	7	8	9	10	11
12	13	14	15	16	17	18
19	20	21	22	23	24	25
26	27	28	29	30	31	★

జూన్

ఆది	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని
30	★	★	★	★		1
2	3	4	5	6	7	8
9	10	11	12	13	14	15
16	17	18	19	20	21	22
23	24	25	26	27	28	29

జూలై

ఆది	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని
★	1	2	3	4	5	6
7	8	9	10	11	12	13
14	15	16	17	18	19	20
21	22	23	24	25	26	27
28	29	30	31	★	★	★

ఆగస్టు

ఆది	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని
★	★	★	★	1	2	3
4	5	6	7	8	9	10
11	12	13	14	15	16	17
18	19	20	21	22	23	24
25	26	27	28	29	30	31

సెప్టెంబర్

ఆది	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని
1	2	3	4	5	6	7
8	9	10	11	12	13	14
15	16	17	18	19	20	21
22	23	24	25	26	27	28
29	30	★	★	★	★	★

అక్టోబర్

ఆది	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని
★	★	1	2	3	4	5
6	7	8	9	10	11	12
13	14	15	16	17	18	19
20	21	22	23	24	25	26
27	28	29	30	31	★	★

నవంబర్

ఆది	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని
★	★	★	★	★	1	2
3	4	5	6	7	8	9
10	11	12	13	14	15	16
17	18	19	20	21	22	23
24	25	26	27	28	29	30

డిసెంబర్

ఆది	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని
1	2	3	4	5	6	7
8	9	10	11	12	13	14
15	16	17	18	19	20	21
22	23	24	25	26	27	28
29	30	31	★	★	★	★

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radhakrishna at The Andhra Patrika Press, 6 & 7, ThambuChetty Street, Madras-1. Editor: S. Sambhu Prasad. Phone: Madras 22244 & 21747, Hyderabad: 5307.